తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4
సంచిక : 12
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com

# ప్రజా మంటలు

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 30, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## పండుగ వాతావరణంలో వైభవోపేతంగా దశాబ్ది వేడుకల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల మే 29 (ప్రజా మంటలు):** రాష్ట్ర దశాబ్ది వేడుకల నిర్వహణపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించనున్నట్లు మిగతా... 2లో




# ఘనంగా దశాబ్ది.. ఉత్సవాలు...

- హెచ్‌వోడిల కోసం ట్విన్ టవర్ల నిర్మాణం
- స్థలాలు అన్వేషించాలని ఆదేశం
- సచివాలయం ముందు సుందరీకరణ పనుల పరిశీలన
- అధికారులను ఆదేశించిన సిఎం కెసిఆర్

**హైదరాబాద్,మే29(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరగాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఇటీవల సచివాలయంలో కలెక్టర్ల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లకు సంబంధించిన పురోగతిపై సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జూన్ 2 నుంచి రోజూ వారీగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖలు తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సీఎంకు వివరించారు. దేశం గర్వించేలా నిర్మించుకున్న అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఉద్యోగులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విధి నిర్వహణకు అనువుగా నిర్మాణమైందని, అధికారులు సిబ్బంది ఆహ్లాదకరవాతావరణంలో పనిచేస్తున్నారని సీఎం హర్షం వ్యక్తం చేశారు. సచివాలయం ప్రారంభించుకుని నెల రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో సచివాలయంలో మౌలిక వసతులు పూర్తవ్వడం గురించి, సౌకర్యాలు అందుబాటులోకి రావడం గురించి సీఎస్ శాంతకుమారిని సంబంధిత ఉన్నతాధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం సంతోషం వ్యక్తం చేశారు. సచివాలయం పూర్తిస్థాయిలో పని విధానంలోకి వచ్చిన నేపథ్యంలో, ఆయా ప్రభుత్వ విభాగాధిపతుల (హెచ్‌ఓడీ) కార్యాలయాలను ఒకే చోటకు చేర్చడం గురించి సీఎం చర్చించారు. హెచ్‌ఓడీ అధికారులకు సెక్రటేరియట్‌తో తరచుగా పని ఉంటున్న నేపథ్యంలో వారి కార్యాలయాలను సెక్రటేరియట్ దగ్గర్లో సమీకృతంగా ఒకే చోట నిర్మించేందుకు సీఎం నిర్ణయించారు. అన్ని రంగాలకు చెందిన ప్రభుత్వ శాఖల్లోని హెచ్‌ఓడీలు వాటి ఆధ్వర్యంలో పని చేస్తున్న పూర్తిస్థాయి సిబ్బంది సంఖ్య, తదితర అంశాల గురించి అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. సెక్రటేరియట్ అందుబాటులో విశాలమైన ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడున్నాయో సీఎం అడిగితెలుసుకున్నారు. స్థల నిర్ధారణ తర్వాత అవసరం మేరకు, హెచ్‌ఓడీలన్నీ ఒకే చోట ఉండేలా ట్విన్ టవర్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు సీఎం తెలిపారు. ఇకపోతే సచివాలయం ముందు జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా కెసిఆర్ పరిశీలించారు. పచ్చిక బయలల్లను ఏర్పాటుతో పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే పనులన్నీ పూర్తయి మిగతా... 2లో

## మండుతున్న ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి

- ఉపాధి,నిత్యకూలీలకు తప్పని యాతన
- జాగ్రత్తలు తీసుకోకుంటే ముప్పు తప్పదు
- జిల్లా ప్రజలకు వైద్యాధికారుల హెచ్చరిక



**ఆదిలాబాద్,మే29(ప్రజామంటలు):** భానుడి ఉగ్రరూపంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటేనే బయటకు వెల్లాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. గత వారం రోజుల కంటే ఉమ్మడి జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా ప్రజలు ఉక్కపోతతో తల్లడిల్లుతున్నారు. ఉదయం 9గంటల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. సాయంత్రం వరకూ వడగాల్పులు వీచడంతో తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. రోజురోజుకు సూర్యుడు ప్రతాపం చూపడంతో రహదారులు సైతం నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు మిగతా... 2లో



## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం


- కలెక్టరేట్ ముందు రైతులతో జూపల్లి ధర్నా
- ధర్నాతో భారీగా నిలిచిపోయిన వాహనాలు
- జూపల్లిని అరెస్ట్ చేసి తరలించిన పోలీసులు

**నాగర్ కర్నూల్,మే29(ప్రజామంటలు):** రైతులతో కలిసి ఆందోళనకు దిగిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును పోలీసులు అరెస్ట్ చేశారు. నాగర్ కర్నూల్ కలెక్టర్ రేట్ ఎదుట సోమవారం ధర్నాకు దిగిన జూపల్లిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వరి కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టాలని జూపల్లి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళు చేస్తున్నామని చెబుతున్నా రైతులకు మాత్రం తీవ్ర అన్యాయం జరుగుతోందని జూపల్లి ఆరోపించారు. వరి కొనుగోళ్లలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అరికట్టాలని కోరినా ప్రయోజనం కనిపించలేదన్నారు. దాంతో సోమవారం నాడు రైతులతో కలిసి నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కు ఆఫీసు ఎదుట ఆందోళనకు దిగారు. కలెక్టర్ సత్వరమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి జూపల్లి డిమాండ్ చేశారు. అయితే అధికారులు స్పందించకపోవడంతో రోడ్డుపైనే రైతులతో కలిసి బైటాయించి అన్నదాతలకు న్యాయం చేయాలని కోరారు. రోడ్డుకు అడ్డంగా బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం తలెత్తి, వాహనాలు పెద్ద సంఖ్యలో ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. తాము చెప్పినా వినిపించుకోవడం లేదని కలెక్టరేట్ ఎదుట ధర్నాకు మిగతా... 2లో

## టీఎస్ ఐసెట్-2023' పరీక్ష ప్రిలిమినరీ

- జూన్ 4న వెలువడనున్న ఆన్సర్ 'కీ'

**వరంగల్,మే29(ప్రజామంటలు):** తెలంగాణలోని ఎంబీఏ,ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 'టీఎస్ ఐసెట్-2023' పరీక్ష ప్రిలిమినరీ ఆన్సర్ 'కీ' జూన్ 4న వెలువడ నుంది. ఆన్సర్ కీపై ఏమైనా అభ్యంతరాలుంటే జూన్ 6



నుంచి 8 వరకు అభ్యంతరాలు స్వీకరించి, జూన్ 20న ఐసెట్ ఫలితాలను ప్రకటించనున్నారు. రాష్ట్రంలోని 20 కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన పరీక్షకు 70,900 మంది హాజరయ్యారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 26, 27 తేదీల్లో రెండు సెషన్లలో టీఎస్ ఐసెట్-2023 పరీక్ష నిర్వహించారు. మిగతా... 2లో



## దేశానికే ఆదర్శంగా... తెలంగాణ అభివృద్ధి

- 9ఏళ్లలో అనేక రంగాల్లో గణనీయమైన ప్రగతి
- దశాబ్ది ఉత్సవాలపై అధికారులో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమీక్ష
- ప్రజలకు చాటిచెప్పేలా ఉత్సవాల నిర్వహణకు ఆదేశాలు

**మహబూబ్‌నగర్,మే29(ప్రజామంటలు):** తొమ్మిదేళ్లలో వివిధ అంశాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలబడి జాతీయ స్థాయిలో సింహభాగాన్ని ఆక్రమించిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గతంలో పాలమూరు అంటే ప్రపంచవ్యాప్తంగా వలసలకు ప్రసిద్ధి అని,అలాంటి ఈ రోజు మహబూబ్‌నగర్‌కు వలస వస్తున్నారని అన్నారు. జిల్లా అన్నిరంగాల్లో ఎంతో ప్రగతిని సాధించిందని, ఉపాధితో పాటు ఉద్యోగం, వ్యవసాయం, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణ తొమ్మిదేళ్ల విజయాలను ప్రతి ఒక్కరికీ చెప్పేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. మిగతా... 2లో


## ఇస్రో రాకెట్ ప్రయోగం విజయవంతం

- నావిక్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-01 ప్రయోగం

**శ్రీహరికోట,మే29(ప్రజామంటలు):** సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి మరో రాకెట్ ప్రయోగం జరిగింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్12 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ప్రయోగించిన ఈ వాహకనౌక.. 27.30 గంటల సుదీర్ఘ కౌంట్ డౌన్ తర్వాత ఉదయం 10.42 గంటలకు నింగిలోకి దూసుకెళ్లి ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని విజయ వంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. రాకెట్ బయలుదేరిన తర్వాత 18 నిమిషాలకు ఉపగ్రహాన్ని 251 కి.మీ. ఎత్తులో జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశట్టింది. భారతదేశా నికి చెందిన రెండో తరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్-01 మొదటిది. మిగతా... 2లో



## ప్రజానాడి








## హజ్ యాత్రకు ప్రత్యేక ఏర్పాట్లు

- హజ్ కమిటీ భవన్‌లో అధికారులతో మంత్రి సమీక్ష

**హైదరాబాద్,మే29(ప్రజామంటలు):** హజ్‌యాత్రకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నదని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. హైదరాబాద్ హజ్ కమిటీ భవనంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హజ్‌యాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఎయిర్ పోర్టు, రవాణా, పోలీసులు, జీహెచ్ఎంసీ, రోడ్లు మిగతా... 2లో

## బీజేపీలో చేరడం కష్టమే..!

- బిజెపిలోకి వచ్చేందుకు పొంగులేటి, జూపల్లిల విముఖం
- పలుమార్లు చర్చించినా కానరాని ఫలితం
- బిజెపికి అంత సీన్ లేదన్న భావనలో ఇద్దరు నేతలు
- కాంగ్రెస్‌లో చేరకుండా మాత్రం ఆపగలిగాను: ఈటెల

**హైదరాబాద్,మే29(ప్రజామంటలు):** పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు ఇద్దరూ బీజేపీలో చేరడం కష్టమేనని.. బిజెపి రాష్ట్ర చేరికల కమిటీ ఛైర్మన్ ,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సంసందర్భంగా ఆయన వారితో జరిపిన చర్చల గురించి వివరించారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉంది. బిజెపి లేదు. పొంగులేటి,జూపల్లితో నేను రోజూ మాట్లాడుతున్నాను. వారే నాకు రివర్స్ కౌన్సెలింగ్ ఇస్తున్నారు. బిజెపిలో చేరేందుకు వారికి కొన్ని ఇబ్బందులున్నాయని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరకుండా మాత్రమే ఆపగలిగానని.. కానీ బీజేపీలోకి తీసుకు రాలేకపోయానని ఈటల చెప్పు కొచ్చారు. దీంతో పొంగులేటి, జూపల్లి ఇద్దరూ



కూడా కాంగ్రెస్‌లో చేరనున్నట్లు పరోక్ష సంకేతాలు ఇచ్చినట్లయింది.. బీఆర్ఎస్ బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుని.. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఆకర్షిస్తున్నాయి. ఖమ్మంలో కాస్తో కూస్తో బలం ఉన్న ఆ ఇద్దరిని తమ జట్టులో కలుపుకోడానికి ఉబలాటపడుతు న్నాయి. అయితే బీజేపీ నుంచి ఈటల ఓ అడుగు ముందు కేశారు. నేరుగా తానే వెళ్లి రెండుసార్లు మిగతా... 2లో

## హజ్ యాత్రకు ప్రత్యేక ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి..**

భవనాల శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం అన్ని వసతులు సమకూర్చినట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. హజ్‌హౌస్‌లో అవసరమైన సౌకర్యాలను పూర్తి చేసినట్లు మంత్రి వివరించారు. హైదరాబాద్ నుంచి వివిధ శాఖల సహకారంతో ప్రత్యేక విమాన సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాత్రికుల వసతి, బస, విమానాల టికెట్ బుకింగ్, బోర్డింగ్ సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ హజ్‌హౌస్‌లో పాసులు, సామాను స్క్రీనింగ్, సామగ్రి చెక్ఇన్, మెడికల్, టీకా వంటివి ఏర్పాటు చేశారని చెప్పారు. శంషాబాద్ జీఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రత్యేక టెర్మినల్ సౌకర్యం ఏర్పాటు చేశారన్నారు. యాత్రికుల కోసం దయాస్, సిట్టింగ్ ఏర్పాట్లు, బస్ పాయింట్లు దిగడం, సామాగ్రి స్క్రీనింగ్, చెక్ ఇన్ కౌంటర్లు, మొదలైనవి హజ్‌హౌస్‌లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దాదాపు 7వేల మంది హైదరాబాద్ నుంచి హజ్‌యాత్రకు వెళ్లనున్నారని పేర్కొన్నారు. జూన్ 5 నుంచి నుంచి హజ్ చార్టర్ విమానాలు నడుపుతారని, యాత్రికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యాత్రికుల కోసం విస్తారా ఎయిర్‌లైన్స్ హజ్‌హౌస్‌కు రిపోర్ట్ చేస్తారని తెలిపారు. ఆన్‌లైన్ ఈ–బుకింగ్ సిస్టమ్, మాన్యువల్ బుకింగ్ సిస్టమ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ సలీం, ప్రభుత్వ సలహాదారు ఏకే ఖాన్, వక్ఫ్ బోర్డు చైర్మన్ మహ్మద్ మసిఉల్లాఖాన్, మైనార్టీ కార్పోరేషన్ ఉన్నతాధికారి షఫీ ఉల్లాఖాన్, వివిధశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఈశాన్య భారత్ నుంచి వందే భారత్ ప్రారంభం

### జెండా ఊపి ప్రారంభంచిన మోడీ

**న్యూఢిల్లీ,మే29(ప్రజా మంటలు):** ఈశాన్య ప్రాంతంలో మొట్టమొదటి సారిగా గువాహటి–న్యూ జల్‌పైగురి మార్గంలో ప్రధాని మోడీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండా ఊపి



ప్రారంభించారు. మొదటి ఈశాన్య వందే భారత్ రైలును ప్రారంభించడం వల్ల పర్యాటక రంగానికి ఊతమిస్తుందని, ఈశాన్య ప్రాంతాలలో కనెక్టివిటీని పెంచుతుందని భావిస్తున్నామని ప్రధాని మోడీ ఈ సందర్భంగా అన్నారు. 2016లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాకముందు అభివృద్ధి శూన్యంగా ఉండేదని చెప్పారు. ఈ రైలు గౌహతి –న్యూ జల్పాయిగురి మధ్య 411 కి.మీ దూర రైలు ప్రయాణాన్ని 5 గంటల 30 నిమిషాల్లో కవర్ చేస్తుంది. ఇది అత్యంత వేగవంతమైన రైలు. ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించనుంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీస్ వారానికి ఆరు రోజులు నడుపుతామని రైల్వే అధికారులు చెప్పారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లోని ఎగ్జిక్యూటివ్ చైర్ కారు ఒక్కొక్కటి 52 సీటింగ్ కెపాసిటీని కలిగి ఉన్నాయి.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**

దిగిన మాజీ మంత్రి జూపల్లితో పాటు రైతులను పోలీసులు అరెస్ట్ చేశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్న జూపల్లిని పోలీసులు అరెస్ట్ చేయడంతో రైతులు, ఆయన మద్దతుదారులు ఓ బైక్ కు నిప్పుపెట్టారు. దాంతో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

గత కొన్నిరోజులుగా కొల్లాపూర్ మార్కెట్ యార్డ్‌లో రైతులతో కలిసి ధాన్యాన్ని పరిశీలిస్తున్నారు జూపల్లి. పండించిన ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కి తీసుకొచ్చి పది రోజులైనా తూకం చేయడంలేదని రైతులు జూపల్లికి తమ సమస్యను చెప్పుకున్నారు. తూకం చేసిన వాటికి పది రోజులైనా రసీదులు ఇవ్వడం లేదని, అధికారులు మిల్లర్లకు వంత పాడుతూ ధాన్యం తూకం చేస్తున్న సందర్భంలో క్వింటాలకు 5 నుండి 10 కిలోల మేర తరుగు తీయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతన్నలు ఇబ్బంది పడుతున్నారని, ఉన్నతాధికారులు గానీ, ప్రభుత్వం గానీ చర్యలు తీసుకోవాలని జూపల్లి పలుమార్లు కోరారు. నాలుగైదు రోజుల కిందట నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ కి ఫోన్ చేసి కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలు కొనుగోలు కేంద్రాల్లో సమస్యలున్నాయని తెలిసినా, ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని జేసీ ని జూపల్లి ప్రశ్నించారు. ఫలితం లేకపోవడంతో నేడు కలెక్టరేట్ ఎదుట రైతులతో కలిసి ధర్నాకు దిగడంతో పోలీసులు మాజీ మంత్రి జూపల్లితో పాటు రైతులను అరెస్ట్ చేశారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేయడంతో చాలా ఆనందంగా ఉందని మాజీ మంత్రి జూపల్లి అన్నారు. గడచిన మూడు సంవత్సరాల నుంచి తనను పార్టీ నాయకుడిగా కూడా గుర్తించ లేదన్నారు. తనకు పంజరంలో నుంచి పక్షి బయటకు వచ్చినంత సంతోషంగా ఉందని, తన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా సస్పెండ్



చేయడంతోనే బీఆర్ఎస్ వాళ్లకు తానంటే ఎంత భయముందో తెలిసిందన్నారు. ఖజానాలో సొమ్మును ఇష్టారీతిన పంచుతున్నారా, సభ్యత్వ నమోదు కోసం పుస్తకాలు అడిగితే ఎందుకు ఇవ్వాలేదని జూపల్లి ప్రశ్నించారు. ఈ క్రమంలో పార్టీ నుంచి ఆయనను సస్పెండ్ చేశారు.

# మండుతున్న ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి

**మొదటిపేజీ తరువాయి..**

వడదెబ్బ సోకుతోంది. శరీర ఉష్ణోగ్రత పెరగడంతో తలనొప్పి వస్తోంది. నాడి వేగంగా కొట్టుకోవడం నాలుక ఎండి పోవడం శరీరంలో నీటి శాతం కోల్పోవడం, పాక్షిక, లేదా పూర్తిగా అపస్మారకం చేరడం వంటి లక్షణాలు కలిగి ఉంటే వడదెబ్బ సోకినట్లుగా గుర్తించవచ్చు. ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో తిరగటం, పని చేయడం, ఆడటం చేయరాదు. తప్పని



పరిస్థితిల్లో వెళ్లాల్సి వస్తే తలపై టోపి, గొడుగు, తెల్లని వస్త్రం కప్పుకోవాలి. తెల్లని నూలు వస్త్రాలు మాత్రమే ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి ప్రారంభం నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు తొమ్మిదిమంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్‌లోనే ఈవిధంగా ఉంటే రానున్న మేలో ఏ విధంగా ఎండలు మండుతాయోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే వేసవి ప్రారంభంలోనే విపత్తుల నిర్వహణపై అధికారులతో పాలనాధికారి సమావేశం నిర్వహించి రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో వడదెబ్బ నుంచి నివారణ చర్యలు, జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. రానురాను ఎండలు ముదరడంతో భూగర్భ జలాలు అడుగంటడంతో బోరుబావుల్లో నీటి మట్టం తగ్గుముఖం పడుతోంది. పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇక పొట్ట కూటి కోసం రెక్కలు ముక్కలు చేసుకునే కూలీలు వడదెబ్బతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా శ్రమించడంతో వారు ప్రాణం మీదకు తెచ్చుకోవాల్సి వస్తోంది. వడదెబ్బపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని ప్రణాళిక రూపొందించారు.

ఉదయం, సాయంత్రం సమయాల్లో మినహాయిస్తే మధ్యాహ్నం వేళల్లో వీలైనంత వరకు నీడ పట్టునే ఉంటే మంచిదన్న అభిప్రాయంతోపాటు ఏ గ్రామంలోనైనా వడదెబ్బతో మృతిచెందినా, ఇతర ఏ కారణంతో మరణించినా తక్షణమే వీఆర్ఏ సమాచారం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఏగ్రామంలో నీటి సమస్య ఉంటే ఆయా గ్రామాల్లో నోడల్ అధికారిని భర్తీ చేసుకుని అతని ద్వారా ఆయా సమస్యలను తీర్చుకునేలా ప్రతి అవాసానికి వీఆర్ఏకు బాధ్యతలు అప్పగించారు. అయితే మంచినీటి ఎద్దడి నివారణ సమస్యలు కాస్తా పరిష్కారానికి చర్యలు చేపట్టినా, క్షేత్ర స్థాయిలో వడదెబ్బపై ప్రచారం పూర్తిగా చేపట్టడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించలేదు. ఇప్పటినుంచి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అడ్డుకట్టకు కృషి చేయాల్సిన అవసరం ఆయాశాఖల అధికారులపై ఎంతైనా ఉంది.

## ఇస్రో రాకెట్ ప్రయోగం విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

2,232 కిలోల బరువున్న దీని జీవితకాలం 12 ఏళ్లు. ఈ ఉపగ్రహం భారత్ ప్రధాన భూభాగం చుట్టూ సుమారు 1500 కి.మీ పరిధిలో రియల్ టైమ్ పొజిషనింగ్ సేవలను అందిస్తుంది. జీఎస్ఎల్వీ వాహనాల్లో ఇది 15వ ప్రయోగం. సోమవారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు జీఎస్ఎల్వీ–ఎఫ్12 వాహకనౌక ఎన్‌వీఎస్–01 ఉపగ్రహాన్ని నింగిలోకి తీసుకెళ్లింది. ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. అనంతరం ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. ప్రయోగానికి ముందుగా నిర్వహించే కౌంట్‌డౌన్ పక్రియ ఆదివారం ఉదయం 7 గంటల 12 నిమిషాలకు ప్రారంభమైంది. ఇది నిరంతరాయంగా 27.30 గంటలపాటు కొనసాగిన తర్వాత షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. జీఎస్ఎల్వీ–ఎఫ్12 పొడవు 51.7 మీటర్లు. బరువు 420 టన్నులు. భారతదేశానికి చెందిన రెండోతరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్–01 మొదటిది. 2,232 కిలోల బరువున్న దీని జీవితకాలం 12 ఏళ్లు. ఈ ఉపగ్రహం భారత్ ప్రధాన భూభాగం చుట్టూ సుమారు 1500 కి.మీ పరిధిలో రియల్ టైమ్ పొజిషనింగ్ సేవలను అందిస్తుంది. భారతదేశానికి చెందిన రెండో తరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్–01 మొదటిది. ఈ ఉపగ్రహంలో రుబిడియం అణుగడియారం ఉంది. ఈ టెక్నాలజీని భారత్ సొంతంగా అభివృద్ధి చేసింది. అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్‌లో నిర్మించారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న పలు ఉపగ్రహాలు అటామిక్ క్లాక్ పనిచేయడం మానేయగానే డేటా పంపడం ఆపేస్తాయి. కచ్చితమైన ట్రాకింగ్‌ను కూడా అందించలేవు. 2018లో కూడా ఇలా పనిచేయని ఉపగ్రహాన్ని మరో శాటిలైట్ పంపి భర్తీ చేశారు. ప్రస్తుతం నాలుగు ఐఆర్ఎన్ఎస్ ఉపగ్రహాలు మాత్రమే లొకేషన్ సర్వీసులను అందిస్తున్నాయి. రెండోతరం నావిక్ ఉపగ్రహాలు ఎల్1 సిగ్నల్స్‌ను పంపగలవు. దీంతో ఉపగ్రహ ఆధారిత నేవిగేషన్ వ్యవస్థలు మరింత మెరుగ్గా పనిచేసేందుకు ఉపయోగపడుతాయి. దేశీయంగా అభివృద్ధి చేసిన ప్రాంతీయ నేవిగేషన్ వ్యవస్థలను తక్కువ విద్యుత్తు, సిగ్నల్ ఫ్రీక్వెన్సీ ఉన్న చిప్స్ అమర్చే పరికరాల్లో, పర్సనల్ ట్రాకర్లలో మరింత మెరుగ్గా వినియోగించుకొనే అవకాశం లభించనుంది.

## ఎమ్మెల్యేలకు చెక్ పెట్టాల్సిందే

### దళితబంధులో వారి పెత్తనం లేపేయాలి

### ధర్నాలో కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్,మే29(ప్రజా మంటలు):** దళిత బంధు స్కీంను ఎమ్మెల్యేల పరిధి నుంచి తీసివేయాలని రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. వారుకమిషన్లకు అలవాటు పడ్డారని అన్నారు. హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత బంధు కొరకు ఎస్సీ 57 ఉపకులాల లొల్లి...అనే అంశంపై ధర్నా చేపట్టారు. ఈ ధర్నలో ఆర్ కృష్ణయ్య పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఎస్సీ ఉపకులాకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నమని తెలిపారాయన. దళిత బంధులో ఎమ్మెల్యేలు కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. దళిత బంధు పథకాన్ని దళితులతో పాటు ఉప కులాల వారికి కూడా ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి దళిత బంధు తీసుకోవాలని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఉప కులాలు పేదరికంలో ఉన్నాయని చెప్పిన కృష్ణయ్య.. రాజకీయ నేతలు ఓబీసీలను ఓట్ల కోసం వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. గురుకుల పాఠశాలల్లో ఎస్సీ ఉప కులాల పిల్లలకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆర్ కృష్ణయ్య. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం కూలిపోవడానికి ప్రధాన కారణం భూ కబ్జాలే అని పేర్కొన్నారు.

# టీఎస్ ఐసెట్-2023’ పరీక్ష ప్రిలిమినరీ

**మొదటిపేజీ తరువాయి..**

ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌లో ఆన్‌లైన్ విధానంలో ఐసెట్ పరీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఐసెట్ పరీక్ష హాల్‌టికెట్లను తెలంగాణ ఉన్నత విద్యామండలి మే 22న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం ఐసెట్ నిర్వహణ బాధ్యతను చేపట్టిన సంగతి తెలిసిందే. మొత్తం 200 మార్కులకు ఐసెట్ ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో మొత్తం 200 ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష సమయం 150 నిమిషాలు. పరీక్షలో మూడు సెక్షన్లు (సెక్షన్–ఎ, బి, సి) ఉంటాయి. వీటిలో సెక్షన్–ఎ: అనలిటికల్ ఎబిలిటీ–75 ప్రశ్నలు–75 మార్కులు, సెక్షన్–బి: మ్యాథమెటికల్ ఎబిలిటీ–75 ప్రశ్నలు–75 మార్కులు, సెక్షన్–సి: కమ్యూనికేషన్ ఎబిలిటీ–50 ప్రశ్నలు–50 మార్కులు ఉంటాయి. ఐటీ రంగంలో స్థిరపడాలనుకునేవారికి ఎంసీఏ సరైన ఎంపిక అని చెప్పవచ్చు. ఇందుకు మ్యాథ్స్ పై పట్టు ప్రాక్టికల్ ఓరియంటేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ ఉన్నవారు ఈ రంగాన్నే ఎంచుకోవచ్చు. ఇందులో ఎక్కువ టెక్నాలజీతో పని చేయాల్సి ఉంటుంది. కాబట్టి టెక్నాలజీలో వస్తున్న మార్పులకు ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ దానిపై అవగాహన అధ్యయనం చేయగలగాలి. ప్రస్తుతం మార్కెట్లో కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ఎక్కువగా అవకాశాలు లభిస్తున్నాయి. ఎంసీఏ పూర్తి చేసుకున్న వారికి ప్రధానంగా ఉపాధి కల్పించేది సాఫ్ట్ వేర్ రంగమే. ఈ కోర్స్ లో చేరినప్పటి నుంచే ప్రోగ్రామింగ్, నైపుణ్యాలపై దృష్టి సారించాలి. ఈ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవాలి. జాబ్ మార్కెట్లో బీటెక్‌తో పోటీ పడాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా కావల్సిన నైపుణ్యాలకు ప్రాధాన్యమిస్తూ సైన్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ,బ్లాక్‌చైన్ టెక్నాలజీ, ఆటోమేషన్, రోబోటిక్స్ తదితర టెక్నాలజీల ముందు వరుసలో నిలుస్తాయి. పరిశ్రమలకు అనుగుణంగా ఆర్ ప్రోగ్రామింగ్ సేల్స్ ఫోర్స్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, యాప్ డెవలప్మెంట్, ఆండ్రాయిడ్ డెవలప్మెంట్, మొబైల్ అప్లికేషన్ డెవలప్మెంట్ వంటి కోర్సుల్లో ప్రావీణ్యం అవసరం. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైతే మంచి జీతంతో పాటు చక్కటి కెరీర్ను పొందవచ్చు. నేటి యువతను ఎక్కువగా ఆకర్షిస్తున్న కోర్సుల్లో ఎంబీఏ మొదటి మూడు స్థానాల్లో కచ్చితంగా ఉంటుంది. ఈ కోర్సు చేయడం వల్ల కార్పొరేట్ రంగంలోని కీలక బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఎంచుకున్న స్పెషలైజేషన్‌పై ప్రత్యేక ప్రావీణ్యం సంతరించు కోవడంతో పాటు, ప్రాజెక్ట్‌వర్క్ చేయాలి. కార్పొరేట్ రంగంలో ఎందుకు వ్యక్తిగత చొరవ కూడా ఉండాలి. ప్రతి సంవత్సరం ఎంబీఏ పూర్తి చేసుకొని పెద్ద సంఖ్యలో బయటికి వస్తున్నారు. ఉద్యోగాలు మాత్రం కొందరికే లభిస్తున్నాయి. ఎందుకంటే దీని సరిపడా నైపుణ్యాలు కొంతమంది లోనే ఉంటున్నాయి. కాబట్టి అలా నేర్చుకునే వారికి న్యూమరికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం. అలా నేర్చుకున్న వారికి బ్యాంకింగ్, ఫార్మ్, అగ్రికల్చర్, ఇన్సూరెన్స్ ,హెల్త్, ఎఫ్ఎంసీజీ వంటి రంగాల్లో వివిధ స్థాయిల్లో అవకాశాలు లభిస్తాయి.

# ఘనంగా దశాబ్ది ఉత్సవాలు...

**మొదటిపేజీ తరువాయి..**

చివరిదశ సుందరీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్లు భవనాల శాఖ ఇంజినీర్లకు సీఎం పలు సూచనలు చేశారు. అమరుల స్మారకానికి



ముందున్న విశాలమైన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. విగ్రహానికి రెండు వైపులా అత్యద్భుతమైన ఫౌంటేన్లతో సుందరంగా తీర్చిదిద్దాలని ఆర్అండ్‌బీ ఇంజినీర్ శశిధర్‌ను సీఎం ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నన్ని రోజులు అమరుల స్మారకం వద్దకు వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. అక్కడ నుంచి బీఆర్‌కే భవన్ వద్ద నిర్మించిన వంతెనల నిర్మాణాన్ని సీఎం పరిశీలించారు.హుస్సేన్ సాగర్ తీరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం అమరజ్యోతిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పరిశీలించారు. అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో వారికి గుర్తుగా స్మారక స్థూపాన్ని నిర్మిస్తున్నది.

తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పదేళ్లు కాబోతున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 2 నుంచి 22 వరకు ఉత్సవాలు జరుగనున్నాయి. జూన్ 22న 'అమరుల సంస్మరణ' కార్యక్రమం జరుగనున్నది. తెలంగాణ వ్యాప్తంగా పల్లెపల్లెనా, పట్టణాలు, నగరాల్లో, విద్యాలయాల్లో అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించనున్నారు. అమరుల సంస్మరణ తీర్మానాలు చేయనున్నారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరిస్తారు. అదే రోజు ట్యాంక్ బండ్‌పై కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు అమరుల స్మారకాన్ని సీఎం కేసీఆర్ అదే రోజున ఆవిష్కరించనున్నారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ స్థూపాన్ని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణం పనులను పరిశీలిస్తూ కలియతిరిగారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని అండ్‌బీ అధికారులకు సీఎం ఆదేశించారు.

## పండుగ వాతావరణంలో వైభవోపేతంగా దశాబ్ది వేడుకల నిర్వహణ

**(మొదటి పేజీ తరువాయి)**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపారు.

సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి లిజిల్లా కలెక్టర్, ఎస్పీ భాస్కర్ అదన కలెక్టర్లు బిఎస్ లతా మంద మకరంద జిల్లా అధికారులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ, జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకలలో మన ప్రగతి చాటేలా విధంగా ఘనంగా నిర్వహించాలనిఅన్నారు. రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ద చూపిస్తూ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు.

రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికలో వేడుకలు జరగాలని, ప్రతి గ్రామం నుంచి రైతులను డప్పులుతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలకు తీసుకొని రావాలని, అక్కడ ప్రభుత్వం ప్రతి రైతుకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహాయంపై తెలియజేయాలని, భోజన ఏర్పాట్లు ఉండాలని అన్నారు. జూన్ 8న ఊరురా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్ద చెరువు వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా చేయాలని తెలిపారు.

రైతు దినోత్సవం,ఊరురా చెరువుల పండుగ నిర్వహణకు జిల్లాలో అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలని, క్షేత్ర స్థాయిలో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు కావద్దని సీఎస్ అన్నారు. విద్యుత్ రంగంలో గత పరిస్థితి, నేడు సాధించిన ప్రగతి తెలియజేస్తూ నాడు- నేడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పోలీస్ ఆధ్వర్యంలో సురక్షా దివస్, తెలంగాణ రన్ నిర్వహించాలని అన్నారు. పారిశ్రామిక ప్రగతి, సాగునీటి రంగంలో సాధించిన విజయాలు తెలియజేయాలని అన్నారు. జూన్ 9న సంక్షేమ సంబురాలు సందర్భంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం ప్రారంభించాలని అన్నారు. బీసి కుల వృత్తుల ఆర్థిక సహాయంపై క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ప్రకారం మార్గదర్శకాలు అందిస్తామని, దాని ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేసి జూన్ 9న ప్రారంభించాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో సాధించిన ప్రగతి, క్రొత్త ఆసుపత్రుల ఏర్పాటు, అందిస్తున్న అదనపు సేవలను వివరించాలని, వైద్య, ఆరోగ్య శాఖ దినోత్సవం నాడు కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభించాలని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘనంగా చాటాలని సీఎస్ అన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయాలని, సఫాయిన్న సలాం అన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.

మిషన్ భగీరథ క్రింద ఇంటింటికి త్రాగునీటి సరఫరా, గిరిజనోత్సవం, పెరిగిన పచ్చదనం, విద్యాశాఖలో సాధించిన ప్రగతి పక్కాగా తెలియజేయాలని, ఆధ్యాత్మిక రంగంలో సాధించిన ప్రగతి, అమరుల సంస్కరణ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లు జిల్లా ఎస్పీ భాస్కర్ అదరం కలెక్టర్లు బిఎస్సి లత మంద మకరంద వివిధ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు

### దేశానికే ఆదర్శంగా... తెలంగాణ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జూన్ 2 నుంచి 22 వరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను తీసుకువచ్చామన్నారు.

ధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.గతంలో కలెక్టర్లు, పరిపాలన అంటే తెలిసేది కాదని, ఇప్పుడు కేవలంలో గంటల్లో కలెక్టర్‌ను కలిసే అవకాశం సీఎం కల్పించారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, పారిశ్రామిక రంగం, వ్యవసాయం ఇలా అనేక రంగాలు అభివృద్ధిలో ముందున్నాయన్నారు. 2014కు పూర్వం తెలంగాణ, 2014 తర్వాత తెలంగాణను కళ్లకు కట్టినట్టుగా ప్రజలందరికీ తెలియజేసే బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరిపై ఉందన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసే బాధ్యత అధికారులదేనన్నారు. అన్నిశాఖలు ప్రగతిని నివేదికలను తయారు చేయాలని ఆదేశించారు.

తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవులను, కళాకారులను సత్కరించాలని, తెలంగాణ గిరిజన ఉత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గిరిజనులను పిలిచి సేవాలాల్ మహారాజ్, దేవాలయం మండపం గురించి తెలియజేయాలని, తెలంగాణ మంచినీళ్ల పండుగ సందర్భంగా అన్ని వాటర్ ట్యాంకుల వద్ద గతంలో నీటి కోసం మహిళలు పడిన ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితిపై నాడు- నేడు ఫొటోలతో తెలియజేసే ప్రయత్నం చేయాలని సూచించారు.

# బీజేపీలో చేరడం కష్టమే..!

**మొదటిపేజీ తరువాయి..**

వారిద్దరితో చర్చించారు. కానీ వర్కవుట్ కావడం లేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జూపల్లి.. ఎవరికి వారే బాగా పట్టున్న నేతలుకావడంతో వారిద్దరినీ పార్టీలో చేర్చుకోవటం వల్ల వచ్చే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ నాయకత్వం చాలా ఆఫర్లు ఇచ్చిన ట్లుగా ప్రచారం జరిగింది. అయితే అప్పటికప్పుడు జెండా కప్పుకోకుండా కర్ణాటక ఎన్నికల ఫలితాల వచ్చాక తుది నిర్ణయం తీసుకుంటామని ఈటల బృందానికి పొంగులేటి హామీ ఇచ్చారు. బీజేపీకి వ్యతిరేక ఫలితం రావడంతో ఇక బీజేపీలో చేరిక గురించి మర్చిపోయారు. ఫలితాల తర్వాత మాత్రం కాంగ్రెస్ వైపే పొంగులేటి ,జూపల్లి అడుగులు కూడా పడుతున్నాయన్న ప్రచారం జరిగింది.

కాంగ్రెస్‌కే జై కొట్టాలని ఇద్దరు నేతల అనుచరులు కూడా పట్టుబడటంతో ఆ మేరకు తుది నిర్ణయానికివచ్చినట్టు సమాచారం. వాస్తవానికి ఇంతకు ముందే ఇద్దరూ కాంగ్రెస్ జెండా కప్పుకోవాలి. ప్రియాంక గాంధీ హైదరాబాద్ పర్యటనలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అనుకున్నారు. అయితే అప్పట్లో బీజేపీ నేతలు వత్తిడి తీసుకురావడంతో ఆలోచన వాయిదా పడ్డప్పటికీ ఇక ఇదే ÷నైల్ డెసిషన్ అంటున్నారని అంటున్నారు. జూపల్లి, పొంగులేటి మాత్రమే కాదు బీజేపీలో చేరాలని చాలా మంది నేతలు ఉత్సాహపడుతున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని గట్టి నమ్మకంతో ఉన్నారు. వారు వారు బీజేపీలో చేరరని అంటున్నారు. అంతే కాదు ఇతర నేతలందర్నీ కూడా కాంగ్రెస్ లోకి రావాలని పిలుపునిస్తున్నారు. ఈ క్రమంలో ఈటల రాజేందర్ ను కూడా పిలుస్తున్నారు. ఏలా చూసినా .. చేరికల కమిటీ చైర్మన్ ఈటల వారిద్దర్నీ బీజేపీలోకి ఆకర్షించడంలోకి విఫలమయ్యారు. మరి ఈటల చెప్పినట్లుగా వారి రివర్స్ కౌన్సెలింగ్ వారిపై ఏమైనా ప్రభావం చూపిందో లేదో త్వరలోనే తేలనుంది.



### తారు రోడ్డు ప్రారంభించిన

## గ్రామ సర్పంచ్ వీరేందర్

**తరిగొప్పుల మే 29 (ప్రజామంటలు):** మండలంలోని అక్కరాజుపల్లి గ్రామం నుండి మంగలివాని కుంట వరకు తారు రోడ్డు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ అమీర్శెట్టి వీరేందర్. ఈ రోడ్డు గాను 2 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు ఇరువైపులా వుండే రైతులు 1 లక్ష 35 వేల వరకు రైతులు చెల్లించగా, గ్రామపంచాయతీ నిధుల నుండి 65 వేల రూపాయలు ఈ రోడ్డు ను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవీందర్, రమేష్, ప్రజా ప్రతినిధి జొన్నగాని సుదర్శన్, అంకం రాజు, గాలి ఐలయ్య, సుధాకర్, రాజు, కొమురయ్య, సురేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘాల కమిటీకి భారీగా తరలిరావాలని పిలుపు

**ఎల్కతుర్తి మే 29 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి రెడ్డి సంఘం అధ్యక్షులు కొమ్మిడి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జూన్ 1వ తేదీన మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ నందు జరిగే రెడ్డీల ఆత్మీయ సభ కు ఉదయం 10:30 అందరూ తప్పకుండా వచ్చి



రెడ్డీల యొక్క ఐక్యతను చాటి చెప్పాలని రెడ్డి కార్పొరేషన్ సాధనకు అందరు కలిసి ఉద్యమించాలని, రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఈ ఆత్మీయ సభను నిర్వహిస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు సభకు సంబంధించిన గోడ ప్రతులను ఎల్కతుర్తి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు కొమ్మిడి జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎడెల్లి రామ్ సుధాకర్ రెడ్డి, కొమ్మిడి రమణారెడ్డి, పెండ్యాల మహేందర్ రెడ్డి, సంఘం సభ్యులు కొమ్మిడి రమణారెడ్డి, నల్ల కరుణాకర్ రెడ్డి, ఐకాస సభ్యులు పాల్గొన్నారు.



షిర్డిలో మూడు రోజుల పాటు జరిగిన "షిర్డి కవితోత్సవం" కార్యక్రమంలో పాల్గొని కవితా గానం చేసిన జనగామకు చెందిన ప్రముఖ కవి, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యదర్శి లగిశెట్టి ప్రభాకర్ దంపతులకు ఘన సన్మానం.



షిరిడీ నారాయణ బాబా ఆశ్రమంలో షిరిడి సాయి ఆధ్యాత్మిక సేవా సమితి సృజమి ఆధ్వర్యంలో జరిగిన కవితోత్సవంలో భాగంగా చిరు సత్కారం పొందిన జనగామకు చెందిన ప్రముఖ కవయిత్రి బుదారపు లావణ్య.



బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్స్ రాజు కి ఢిల్లీ తమ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం.



## జూన్ 4న హన్మకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ విజయవంతం చేయండి

**జనగామ మే 29 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్దత సాధన కోసం జూన్ 4న హన్మకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని, మాదిగ ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం జనగామ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభలకు సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ.... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్దత సాధన కోసం సుదీర్ఘ కాలంగా నడుస్తున్న ఉద్యమం కీలక దశకు చేరుకుందని అన్నారు. గత కొన్ని రోజులుగా ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తూ వచ్చిన బీజేపీ కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఆరాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తూ తీర్మానం చేయడం, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత పట్ల సానుకూల ప్రకటన చేయడం శుభపరిణామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలోకి వచ్చి రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం దేశంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఉందని, ఈ సమయంలో మాదిగ ప్రజ లంతా ఏకమై ఉద్యమాన్ని ఉదృతం చేద్దామని అన్నారు. అందుకోసమే ఊరూరా మాదిగ ప్రజలను కదలించ డానికి ఉమ్మడి జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే జూన్ 4 వ తేదీన ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియం ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి మాదిగ, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. జనగామ జిల్లా ఇంచార్జి, ఇనుముల నర్సయ్య మాదిగ, ఎం.ఇ.ఎఫ్. జాతీయ నాయకులు చెప్పల్ల ప్రసాద్, ఎం.ఆర్.పి.ఎస్. జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, ఎం.ఎస్.పి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ చాడ ఏలియా మాదిగ, రఘునాథ్ పల్లి మండల ఇంచార్జ్ సురేందర్ మాదిగ, విహెచ్ పి ఎస్ లింగాల ఘన్పూర్ కన్వీనర్ గడ్డం సోమరాజు మాదిగ, జనగామ జిల్లా కో-కన్వీనర్లు ఇనుముల అనిల్ మాదిగ, బోట్ల మహేష్ మాదిగ, జనగామ మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, నాయకులు తాటికాయల హరికృష్ణ మాదిగ, పాలమాకులు ఐలయ్య, పాలడుగు యాదగిరి మాదిగ, హరీష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ వేడుకలు

**జగిత్యాల మే 29 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఆవిర్భావ వేడుకలు సోమవారం జగిత్యాలలో ఘనంగా జరిగాయి. టిపిటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ అధ్యక్షతన జరుగగా ధరూర్ క్యాంపు కార్యాలయంలో టిపిటిఎఫ్ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోగ రమేష్ ముగియక ముందే బదిలీలు, పదోన్నతులు కల్పించాలని, బదిలీలు చేయలేని పక్షంలో కనీసం ఆడ్ హాక్ పద్ధతిలో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎఫ్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న డిఏలు ఇతర బిల్లులు వెంటనే మంజూరు చేయాలని రమేష్ కోరారు. ఈ





మాట్లాడుతూ.... 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఏపిటీఎఫ్ నుంచి టిపిటిఎఫ్ ఏర్పాటు అయ్యిందన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. అవసరమైన సమయాల్లో ఉమ్మడి ఉద్యమాలను చేపట్టి చురుకైన పాత్ర పోషించామన్నారు. సామాజిక స్పృహ, చైతన్యం కల్గిన ఏకైక సంఘం టిపిటిఎఫ్ అని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రమేష్ అన్నారు. ఎప్పటికి టిపిటీఎఫ్ వారసత్వాన్ని టిపిటిఎఫ్ కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో బలమైన ఉపాధ్యాయ ఉద్యమాలను నిర్మించవలసిన అవసరం ఉందని రమేష్ అన్నారు. వేసవి సెలవులు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోగ రమేష్, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు సూధ రాజేందర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి. సత్య ప్రకాష్, కూరగాయల చంద్రశేఖర్, ఎడ్ల గోవర్ధన్, జిల్లా కార్యదర్శులు ఏ. లక్ష్మీనరసయ్య, రాచమల్ల మహేష్, అప్పాల గంగయ్య, వేముల సుధాకర్, ఎండి ఫక్రుద్దీన్ వివిధ మండలాల బాధ్యులు చీర్నేని రాజిరెడ్డి, గొల్లపల్లి సత్యనారాయణ, చిలుక రవీందర్, కొత్త రామ్ కుమార్, లావుడ్య రాజయ్య, చిలువేరి కృష్ణ రాజన్, ఎక్కలదేవి రవి, మిట్టపెల్లి రాజశేఖర్, గుగులోతు రాజేష్, అశోక్, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**చిల్పూర్ మే 29 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు మండల అధ్యక్షులు పెండ్యాల దిలీప్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి గుండె విజయ రామ రావు, అసెంబ్లీ కన్వీనర్



ఐలోని అంజిరెడ్డి, తో కలిసి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బొజ్జపల్లి రాజయ్య తనయుడు బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ పాల్గొని మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30వ తారీఖు నుండి జూన్ 30వ తారీకు వరకు గడపగడపకు బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల పేరు తోనే ప్రతి గడపకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఆరు నెలలు ఒక ఉద్యమంలో సైనికుల పని చేయాలని అన్నారు. కుటుంబ పాలనతో తెలంగాణ ప్రజలు విస్కీ వేజారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాలి రాజు యాదవ్, మండల కోఆర్డినేటర్ గూగులోతు మధు, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పన్నీరు అశోక్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు బాల్నే శ్రీను గౌడ్, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటస్వామి రడపాక ప్రదీప్, మండల దళిత మోర్చ మండల అధ్యక్షులు బాణాల శ్రీను, మండల నాయకులు బండి రమేష్ యాదవ్ ,యువ మోర్చ మండల అధ్యక్షులు గొల్లపల్లి వాసు, దళిత మోర్చ మండల ఉపాధ్యక్షులు రజనీకర్, గంటె ఉపేందర్ యాదవ్, యువ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి చీమల వినయ్ యాదవ్, బూత్ అధ్యక్షులు ముక్కెర శ్రవణ్ యాదవ్, గూగులోతు దినేష్, సాధం వేణు యాదవ్, వేల్పుల సంపత్ యాదవ్, తప్పెట రాజు రెడ్డి, భూక్య హరి లాల్, తేజవత్ రమేష్, మారబోయిన రాకేష్, వెలిచాల శ్రీను, దామెర ప్రశాంత్ ఉన్నారు.

## మీకు తోడుగా నేనుంటాను : డా.కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల మే 29 (ప్రజామంటలు):** మన ఇంటికి మన సంజయ్ పాదయాత్ర లో భాగంగా కోరుట్ల పట్టణంలోని 20వ వార్డులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వార్డులో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, గంధం గంగాధర్ పాల్గొన్నారు.





### కోరుట్ల మెడికల్ అసోసియేషన్

## భవన నిర్మాణ భూమి పూజ

**కోరుట్ల టౌన్ మే 29 (ప్రజామంటలు):** కోరుట్ల మెడికల్ అసోసియేషన్ వారి భవన నిర్మాణం కోసం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 5 లక్షల రూపాయలను మంజూరు చేయగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పనులను ప్రారంభించిన కోరుట్ల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సుందరగిరి గ్రామానికి చెందిన కళాకారుడు శ్రీరామోజు రాజ్ కుమార్‌కు విశ్వకర్మ లెజెండరీ అవార్డు

**చిగురుమామిడి మే 29 (ప్రజామంటలు):** విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ విజయవాడలో నిర్వహించిన విశ్వకర్మ లెజెండరీ అవార్డు 2023 కార్యక్రమంలో చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి



చెందిన కళాకారుడు శ్రీరామోజు రాజ్ కుమార్ కు గాయత్రి పీఠాధిపతులు శ్రీ కాంతేంద్ర స్వామివారు, భువనేశ్వరి పీఠాధిపతులు దవత్తురి శక్తి భోగార్దాసన్ స్వాముల ఆశీర్వాదంతో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు , విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి ఏపీ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ చైర్మన్ తోడేటి శ్రీకాంత్ చారి వెంకట్ విశ్వకర్మ తదితరుల చేతుల మీదుగా విశ్వకర్మ లెజెండరీ అవార్డు అందుకున్నారు. కరీంనగర్ జిల్లా పక్షాన ఈ ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిన కమిటీకి ఎల్లవేళలా వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న గురువులకు పెద్దలకు తోటి కళాకారులు అందరికీ రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపాడు.

## రైతుల ధర్నాకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు

**రాయికల్ మే 29 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో రైస్ మిల్లర్స్ క్వింటలకు ఆరు కిలోలు కట్



చేస్తున్నారని రాయికల్ మండలం రామాజీపేట రైతులు బోర్నపల్లి రోడ్డుపై రాస్తారోకో చేశారు. వారికి మద్దతుగా రైతులతో ధర్నాలో పాల్గొన్న బీజేపీ నాయకులు పడాల తిరుపతి ఐకేపీ సెంటర్ కు సంబంధిత అధికారులు డిసిఓ రామానుజన్ తో మాట్లాడారు. అధికారులు ఇకనుండి అలా జరగకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడం ధర్నా రాస్తారోఖో విరమించారు. కార్యక్రమంలో రామాజీపేట ఎంపీటీసీ మహేష్ రైతులు రాజారెడ్డి, నందు మరియు రామాజీపేట రైతులు పాల్గొన్నారు.

## అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్లకార్డుతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఓ వృద్ధుడి నిరసన

**జగిత్యాల మే 29 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం నంచర్ల గ్రామానికి చెందిన చెవుల మల్లయ్య న్యాయం చేయమంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ప్రజావాణిలో వినూత్నంగా నిరసన తెలిపాడు. అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని





మెడలో బోర్డు తగిలించుకొని కలెక్టరేట్ ఆవరణలో బైఠాయించాడు. తన ఇంటికి వెళ్లే దారిని గ్రామ సర్పంచ్ మరికొంత మందితో కలిసి కందకం తవ్వి మూసి వేశాడని ఆరోపించాడు. తన ఇంటికి వెళ్లేందుకు ఇప్పుడు దారి లేదని సమస్యను పరిష్కరించాల్సిందిగా గత నెలలో ప్రజావాణితో పాటు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని ఆవేదన చెందాడు.

బతుకుదెరువు కోసం తన ఇద్దరు కొడుకులు గల్ఫ్ బాట పట్టారని వెనుక ముందు ఎవరు లేని తనను సర్పంచ్ చంపుతానని బెదిరిస్తున్నాడని మల్లయ్య ఆరోపించాడు. చివరికి పోలీసులు అక్కడి వెళ్లి ఆర్డీవోతో మాట్లాడించగా.. సమస్య పరిష్కారం హామీ ఇవ్వగా మల్లయ్య దంపతులు అక్కడ నుండి వెళ్లిపోయారు.

# ప్రజల ఎజెండాకు దూరంగా రాజకీయాలు!

విద్వేషాలు, విభేదాలతో రాజకీయాల్లో నెగ్గుకు కావడం కుదరదు. పార్లమెంట్ సమావేశాలను బహిష్కరిస్తూ వచ్చిన విపక్షాలు ఇప్పుడు..పార్లమెంట్ భవన ప్రారంభోత్సవాన్ని కూడా బహిష్కరించి చరిత్రలో ఓ చెరిగి పోలేని మచ్చను లిఖించుకున్నారు. పార్లమెంట్ ఎవరు ప్రారంభించాలో నిర్ణయించే అధికారం ప్రభుత్వానిదే. ప్రధానిని తక్కువచేసి మాట్లాడడం భారత రాజ్యాంగంలో కుదరదు. రేపు వీరు ఎన్నికైతే పాత పార్లమెంటు నే ఉపయోగిస్తామని చెప్పగలరా అన్నది స్పష్టం చేయాలి. విభేదాలు వేరు..నిర్ణయాలు వేరన్నది గమనించి వుంటే బాగుండేది. ఇకపోతే అధికారంలో ఉన్నప్పుడు యూపిఎ పదేళ్ల కాలంలో చేసినన్ని తప్పులు లెక్కించడానికి సమయం సరిపోదు. పదేళ్లలో దేశాన్ని వెనక్కి నెట్టిన ఘనులు వీరు. ఇవన్నీ ప్రజలు ఇంకా మరచిపోలేదు. వీటిని విస్మరించి బిజెపి చేస్తున్న పాలనపై విమర్శలు చేయడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చుకోవడం కుదరదు. దమ్ములంటే తాము చేసి తప్పులను, తప్పుడు నిర్ణయాలపై చర్చకు రావాలి. ఇకపోతే ఎంతసేపు విభజించు పాలించు అన్న రీతిలో కులమతాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావడం కూడా కుదరకపోవచ్చు. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం.ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. దేశ విభజన జరిగింది. ఇంకా ఆ పీడకల నుంచి మనం బయటపడలేదు. ఈ క్రమంలో సమాజంలో జరుగు తున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తి చూపాల్సిందే. ప్రజా సంక్షేమానికి పోరాడాల్సిందే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని మంచి పాలన అందించేందుకు అసవరమైన సూచనలు ఇవ్వాల్సిందే. కానీ ఇంకా దేశంలో సగం జనాభాగా అవుతున్న వారిని కూడా మైనార్టీలుగా చూపుతూ.. ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతి లో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పుకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు.సమస్యలపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో హిందువులను కించపరిచే రాజకీయాలు చేయడం మానాలి. ఎంతసేపు ఆర్ఎస్ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందని..మోదీ సర్కార్ నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని వామపక్ష నేతలు చేస్తున్న విమర్శలు హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది.హిందువులు ఏదైనా చేస్తే దానిని భూతద్దంలో చూపించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర



వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండించడంలో నాలుకలు మడతపడే స్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహిస్తోంది.. గత తొమ్మిళ్ళలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇక లెఫ్ట్ ఐక్యత లేదా విలీనం విషయంలో సిపిఐ ఎప్పుడూ ఉదారంగా మాట్లాడు తుంటుంది. కానీ సిపిఐకి బలం లేకుండా పోయింది. ఇటీవల ఉన్న జాతీయ పార్టీ ముద్రను కూడా కోల్పోయింది. ప్రతిసారీ జరిగే లెఫ్ట్ సమావేశాల్లో ఐక్యత, ఐక్య పోరాటల గురించి చెబుతున్నా కార్యాచరణ అన్నది లేకపోవడం కారణంగా కమ్యూనిస్టులు ముందుకు సాగడం లేదు. అందుకే ఒక్కో రాష్ట్రంలో అధికా రాన్ని కోల్పోతున్నారు. సత్వర రాజకీయ అవసరాలపైనా చర్చించి ప్రజల్లో నమ్మకం కలిగేలా చేస్తే తప్ప లెఫ్ట్ కు అవకాశాలు లేవనే చెప్పాలి. ఈ క్రమంలో తమ ఆలోచనలకు దగ్గరగా ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలి. వామపక్ష ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేలా లెఫ్ట్ పార్టీలు ముందుకు రావాలి. ఈ క్రమంలో లెఫ్ట్ పార్టీలు నిర్మాణాత్మక రాజకీయాలకు పూనుకుంటే తప్ప ప్రజలు నమ్మరు. కనీసం వచ్చే ఎన్నికలు లక్ష్యంగా ఇప్పటి నుంచే ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే ఫలితం ఉండొచ్చు. ఇకపోతే వారు తమ ఉనికిని మరచి రాజకీయాలు చేయడం వల్లనే ప్రజలకు దూరమవుతూ వచ్చారు. అందుకే వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడి వాదాలే కారణం. ప్రపంచం అంతా మారుతోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల సమస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా వారిని ఇస్లాంకు స్థానం లేకుండా అణచి వేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. ప్రస్తావించరు. చైనా తీరును ఎండగట్టరు. కానీ భారతదేశంలో కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నా..వీరు ఆజ్యం పోస్తుంటారు. ఈ ప్రయత్నాల నుంచి వారు బయటప పడాలి. విపక్షాలు కూడా ప్రజల ఎజెండాతో ముందుకు సాగాలి. అప్పుడే ప్రజలు కూడా ఆదరిస్తారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## లట లట ఆర్

అడవిలో పిల్ల జంతువులు అన్నింటిని బడిలో కూర్చొబెట్టి చదువు చెపుతున్న నక్క 'బాలలు ఇప్పుడు నేను చెపుతున్నవిషయాలను శ్రధగా వినండి. మనంఏదైనా అభ్యసించేవేళ అదివిద్య,అదేవిద్యమనం ప్రదర్శించే వేళ అది కళ. విద్య అనగా బోధన, నిర్దిష్ట నైపుణ్యాల అభ్యాసనల సమీకరణం. ఇంకనూ విశాలమైన భావంలో, పరిజ్ఞానాన్ని,లోకజ్ఞానాన్ని ఇవ్వడం. విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశం, సంస్కృతిని వారసత్వాలకు అందిస్తూ సామాజకీయం జేయడం. విద్య అనగా,మనలో దాగివున్న



అంతర-జ్ఞానాన్ని వెలికి తీయడం. ప్రకృతి మనకు అంతర-జ్ఞానాన్ని ప్రసాదించింది.దానికి సానబెట్టి వెలికి తీయడమే విద్య పని.

ఈరోజు మీకు నేను చదువు ఎలా చెపుతున్నానో తెలుసు కోవడానికి ఎలుగుబంటుని, మన సింహారాజు గారు ఇక్కడకు పంపుతున్నారు , ఆయన అడిగే ప్రశ్నలకు తడబడకుండా టక టకా బదులు చెప్పాలి మీరు ' అన్నాడు.

అప్పుడే వచ్చిన ఎలుగు బంటును చూసి పిల్ల జంతువులన్ని "శుభోదయం " అన్నాయి.

" మీకు తెలుగు బాగావచ్చని నాకు తెలుసు, అందుకే మిమ్ముల్నినేను ఇంగ్లీషులో ప్రశ్నలు అడుగుతాను " అన్నాడు .

" అయ్యగారు ఇది తెలుగు బడి...ఇక్కడ ఇంగ్లీషు .." నసిగాడు నక్క. "నాకు అన్నితెలుసు మధ్యలో మీరు మాట్లాడకండి " అని గద్దించిన ఎలుగుబంటు " రేయ్ గాడిద కొడక డాంకి కి స్పెల్లింగ్ చెప్పరా " అన్నాడు. తల గీరుకుంటూ గాడిద కొడుకు " డింగ్ డాంగ్ కీ " అన్నాడు.

కళ్ళుతిరిగిన ఎలుగ బంటి " ఏయ్ పిల్లరామ చిలుక హిట్లర్ స్పెలింగ్ చెప్పు" అన్నాడు " హెచ్ ఓ టీ యి లట లట ఆర్ " అన్నది.

" నక్కయ్య ఏంపంతులవయ్య నువ్వు ,ఇలాఐతే ఈబడిలోని విద్యార్థులకు చదువెల వస్తుంది? సరే స్టైలింగ్ కు, స్పెల్లింగ్ నువ్వయినా సరిగ్గా చెప్పి తగలడు " అన్నాడు ఎలుగు బంటు.

"ఎస్ పి ఎల్ ఐ ఈ యంగ్ " అన్నడు నక్క .

అదివింటూనే దబ్బున కుర్చితో సహా కిందపడి సృహతప్పాడు ఎలుగుబంటి. ముంతలో నీళ్ళు తెచ్చిముఖంపై చల్లడంతో తెప్పరిల్లిన ఎలుగుబంటి ,తను కూర్చున్న కూర్చి ఊడి రాకపోవడంతో అలానే అడవికి అడ్డంపడి " లట లట ఆర్ " అని అరుచుకుంటూ పరుగుతీసాడు.

" అయ్య ఎండ తగులుతుంది తమరు రంగు మారిపోతారు " అంటూ గొడుగుతో అతని వెనుకనే పరుగు తీసాడు గాడిద.

" తిక్క కుందిరింది తెలుగు బడిలో ఇంగ్లీషు ప్రశ్నలు వేస్తే ఇలాగే ఉంటుంది" అన్నది పిల్లరామచిలుక.

– డా.బెల్లంకొండ నాగేశ్వరరావు.చెన్నయ్
**9884429899**

## "అమోఘం అపూర్వం గుంటూరు శేషేంద్ర శర్మ సాహితీ ప్రస్థానం"

తెలుగు సాహిత్యంలో గుంటూరు శేషేంద్రశర్మ ఒక సంచలనం. అనంతం, అనన్యసామాన్యం ఆయన కవిత్వ రూపం. ఆయన రాసిన ప్రతి అక్షరం సాహితీ లోకాన్ని ఎంతో గొప్పగా ప్రభావితం చేశాయి. ఆయన సాంప్రదాయ, ఆధునిక తత్వాలను మేళవించి అమోఘమైన రచనలు చేశారు. కవిత, వ్యాసం, విమర్శ ఏది రాసిన ఆయన తనకంటూ ఓ ప్రత్యేకమైన ముద్రని ఏర్పరచుకున్నారు. అలంకార శాస్త్రాలను అవలీలగా అవపోసన పట్టిన గొప్ప మేధో సంపన్నుడు. సమభావం, సౌభ్రాతృత్వం అంటూ రచనల్ని అందంగా తీర్చిదిద్దారు. "సర్వేజనా సుఖినోభవంతు" అనేది ఆయన ఆత్మ నినాదం. కడ వరకు ఈ నినాదంతోనే రచనలు చేసి సాహితీ వినీలాకాశంలో మకుటంలేని మహారాజులా ఓ వెలుగు వెలిగారు. అన్నింటినీ మించి ఆయన రూపం కూడా మహారాజులా ఉంటుంది. ఆరడుగుల ఆజానుబాహుడు, అందానికి మారుపేరు. చిరునవ్వే ఆయన వజ్రాభరణం. ఇలా అన్ని తానై అన్నింటా తానై కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సొంతం చేసుకున్న గుంటూరు శేషేంద్ర శర్మ గారు నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకా నాగరాజు పాలెం గ్రామంలో 1927 అక్టోబర్ 20న సుబ్రహ్మణ్యశర్మ, అమ్మాయమ్మ దంపతులు ఇంట సాహితీ మాత ముద్దుబిడ్డగా జన్మించారు.



గుంటూరు ఏసీ కాలేజీలో పట్టభద్రులు. మద్రాస్ లా కాలేజీ నుంచి లా డిగ్రీని విజయవంతంగా పూర్తి చేసి సరస్వతీదేవి ముద్దుబిడ్డగా వినుతికెక్కారు. ఈ సాహితీ విశ్వంభరుడు ఒక వైపు తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మున్సిపల్ కమిషనర్ గా విజయవంతంగా విధులు నిర్వహించారు. ఇలా డబుల్ రోల్ ప్లే చేస్తూ ఇటు వృత్తికి అటు ప్రవృత్తికి సమ న్యాయం చేకూర్చారు. ఈయన సాధారణ విద్యతోపాటు వేదాలు, ఉపనిషత్తులు, తంకశాస్త్రం అధ్యయనం చేశారు. అంతేకాక న్యూక్లియర్ సైన్స్, ఫిలాసఫీ మీద ఆసక్తి ఉన్న మేధావి. థియేటర్ డ్రామా కూడా నేర్చుకున్నారు. వీరు బహుభాషా కోవిదులు. తెలుగు, హిందీ ఉర్దూ, సంస్కృతం భాషలలో అపారమైన పాండిత్యం ఉంది. వీరు అనేక దేశాలు సందర్శించడం వలన ప్రపంచ సాహిత్యం, వివిధ ఫిలాసఫీలు ఆయనను బాగా ప్రభావితం చేశాయి.

ఆయన తను అనుభవించిన ప్రతీది అందరికీ పంచాలని పద్య కవితలు, వచన కవితలు, వ్యాసాలు, కథలు ఇలా అన్ని కోణాల నుంచి అద్భుతమైన రచనలు చేశారు. "శేషజోస్న , చెప్పు వినోదిని, జన వంశం, మండే సూర్యుడు, షోడశి, స్వర్ణ హంస, కాలరేఖ, ఆధునిక మహాభారతం, నా దేశం నా ప్రజలు" మచ్చుతునకలు. పద్య రచన, వచనకవిత్వం రెండింట సమాన ప్రతిభావంతుడు. వచన కవిత్వానికి కొత్త దారులు తెరిచిన మేధా సంపన్నుడు. "కాగాలి నా కాగితం చేసుకుంటాం, దానిమీద నా లోకానికి ఒక స్వప్నం రాసిస్తా,దాని కింద ఊపిరితో సంతకం చేస్తా" అంటారు ఆయన 'ఆధునిక భారతం'లో. సాహిత్య కౌముది, స్వర్ణ హంస, షోడశి రచనల్లో వీరి కవిత్వం, పద్య వైశిష్ట్యం చాలా విశిష్టంగా కనిపిస్తుంది. అలాగే స్వర్ణ హంస కావ్య%శీ%లో జీవాత్మ పరమాత్మ అనే కొత్త ప్రతిపాదనని చూపించారు. అలాగే షోడశి రామాయణ రహస్యాల గ్రంథంలో వాల్మీకి శ్లోకాలకి కూడా ఎవరూ చెప్పినటువంటి సరికొత్త రీతిలో చక్కని అర్థాలతో ఎంతో అద్భుతంగా విశ్లేషించారు. ఆయన మరో విశిష్ట కావ్యం "కవిసేన మేనిఫెస్టో". ఇది అభ్యుదయ కవిత్వం పక్కదోవ పడుతున్న సమయంలో కొత్త భావనని సామాజిక, సాహిత్య స్పృహని కలిగిస్తూ కుళ్ళు రాజకీయాలను కూడా ప్రశ్నిస్తూ అందరూ జనసేనానులు కావాలంటూ శేషేంద్ర చేసినటువంటి శేషేంద్ర మేనిఫెస్టో. ఇలా ఆయన 'కవిసేనకి' రాసిన మేనిఫెస్టో 'జనసేనానికి' ప్రసంగ పాఠమై నిలిచింది.

అలాగే 'నా దేశం నా ప్రజలు, ఆధునిక మహాభారతం'లో కూడా ప్రజల పక్షాన నిలిచి అద్భుతంగా అక్షరీకరించారు. నేటి దుర్ వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి మనిషిలో చైతన్యం రావాలి, ఆ చైతన్యంతో పయనం కావాలి అని చెబుతూ ఎంతో అందంగా మలిచారు ఈ కావ్యాలని. రైతు తాలూకు కూలీల కష్టాన్ని చూసి చలించి తన కవితలో ఇలా రాశారు. 'నేను డ్యాములు ఎందుకు కడుతున్నానో తెలియదు, భూములు ఎందుకు దున్నానో తెలియదు, నా బ్రతుకొక సున్నా అయినా నడుస్తుంది. వేళ్లు కాళ్ళై నడిచే చెట్టు మనిషి. చెట్టుగా ఉంటే ఏడాదికి ఒక వసంతమన్నా దక్కేది. మనిషినై అన్ని కోల్పోయాను" అనే కవిత ఎంతో బాధను, ఆవేదనను కలిగిస్తూ కంటతడి పెట్టిస్తుంది కవి హృదయం ఉన్న ప్రతి ఒక్కరిని. శేషేంద్ర శర్మ గారు రాసిన మరో అద్భుతమైన కవితాక్షరాలు. ఇవి వీరి జీవితం మొత్తం తెలుగు రాష్ట్రాల్లో ఉర్రూతలూగిస్తున్నటువంటి మాటలకందని ముత్యాల మూటలు. "నేనింతా కలిపితే పిడికెడు మట్టే కావచ్చు, కానీ కలమెత్తితే ఒక దేశపు జెండాకున్నంత పొగరుంది నాకు" అంటారు 'ఋతుఘోష' కావ్యంలో శేషేంద్ర శర్మ గారు. వీరి కలం నుండి జాలువారిన ప్రతీ అక్షరం కూడా చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గవి.

బంగారానికి తావి అబ్బినట్లుగా ఉండే రచనలు చేసిన ఈ బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీమతి ఇందిరా దేవితో కలిసి చాలా రచనలు, అనువాదాలు చేశారు. అందులో ముఖ్యమైనది కాళిదాసు మేఘదూతం. ఇంకా ఆయన రాసిన 'నా దేశం నా ప్రజలు' కావ్యం హిందీ, ఉర్దూ, బెంగాలీ, కన్నడ, గ్రీకు, ఇంగ్లీషు భాషలలోకి అనువదింపబడి సాహితీ వినీలాకాశంలో కలికితురాయిగా నిలిచింది. ఇలా తన రచనలతో పాఠకులను పరవశింప చేసిన శేషేంద్రశర్మ వెండితెర మీద కూడా ఓ మెరుపులా మెరిశారు. "నిదురించే తోటలో పాట ఒకటి వచ్చింది, కన్నుల్లో నీరు తుడిచి కమ్మని కల ఇచ్చింది" అంటూ 'ముత్యాల ముగ్గు' 1975 లో విడుదలైన చిత్రం కోసం రాసిన ఒకే ఒక్క పాటతో ఆబాలగోపాలాన్ని ఎంతో గొప్పగా అలరించారు. ఈ సినిమాలో అధికభాగం వీరి నివాసమైన జ్ఞాన బాగ్ ప్యాలెస్ లో తీయడం మరో విశేషం.

గల గల పారే సెలయేరును మురిపిస్తూ తెలుగు సాహిత్యంలో 60 ఏళ్ల పాటు గుంటూరు శేషేంద్ర శర్మ గారు చేసిన సాహితీ సేద్యానికి ఎన్నో అవార్డులు ఆయనను వరించాయి. "భారత ప్రభుత్వ రాష్ట్రేందు బిరుదు కలకత్తా రాష్ట్ర హిందీ అకాడమీ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్" ఇంకా ఎన్నో అవార్డులు పురస్కారాలు సొంతం చేసుకొని సాహితీ మాత ముద్దుబిడ్డగా బాసిల్లారు. ఇలా కవిత్వాన్ని సరికొత్త రీతిలో నడిపించి తెలుగు భాషకి కొత్త అందాన్ని సొగసుల్ని, ఆలోచనల్ని తెచ్చిపెట్టిన గుంటూరు శేషేంద్ర శర్మగారు తన ఇంటి పేరు ద్వారా 'గుంటూరు' ఖ్యాతిని కూడా తన రచనలతో పాటు ప్రపంచం నలుమూలలా వ్యాపింపజేసిన కవిబ్రహ్మ, యుగకవి 2007 మే 30న సాహితీ మాత పాదాల చెంతకు చేరారు.




– పింగళి భాగ్యలక్ష్మి
కాలమిస్టు రచయిత్రి,
గుంటూరు. 9704725609

## దైవ సమానులుగా గుడిలో నిత్య పూజలు అందుకుంటున్న గుండి రాజర్షి"

### మే 30... కర్మయోగి వర్ధంతి సందర్భంగా స్మృత్యంజలి

ఆయన కర్మయోగి. అష్టాదశ పురాణాలను ఔపోసన పట్టి, వేద వేదాంగ సకల శాస్త్రాలపై సాధికారికత కలిగి ఎలాంటి పౌరాణిక సందేహాన్ని అయినా నివృత్తి చేయగలిగిన అపర వేదవ్యాసుడు ఆయన. నిరంతర తపోనిష్టతో, నిత్య భాగవత పారాయణము మందే మునిగి తేలి, సిద్ధిపొందిన తాపసి ఆయన. దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు మొదలు గాగల అగ్ర నేతలు, కవిసామ్రాట్ విశ్వనాథ లాంటి సాంప్రదాయ కవులు, ప్రాచ్య పాశ్చాత్య విద్యావేత్తలు ఎందరి చేతనో పలుమార్లు దర్శింపబడి మహామహులచే పూజింప బడిన పరమ భాగవతోత్తముడు ఆయన. ఆయనే గుండి రాజర్షిగా పేరెన్నిక గన్న గుండి రాజన్న శాస్త్రి. ధర్మపురి క్షేత్ర గోదావరి తీరాన గుడి నిర్మించబడి, విగ్రహ ప్రతిష్ఠ జరిగి, నిత్య పూజలు అందుకుంటున్న దైవ సమానులు గుండి



రాజర్షి.

భారతీయ ప్రాచీన ఆర్ష విద్యలకు నెలవై, హైందవ సనాతన సాంప్రదాయాలకు పట్టు కొమ్మయై, వేద సంస్కృతి సభ్యతలకు ఆలవాలమై, వరదాయినిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా తెలుగునేలపై వాసికెక్కిన, గోదావరి తీరస్త పవిత్ర తీర్థ రాజం ధర్మపురి క్షేత్ర కీర్తి ప్రతిష్టలను, దశదిశలా వ్యాపింప జేశారు, ఆపర వేదవ్యాసులుగా కీర్తించబడే గుండి రాజర్షి... వ్యాస, వాల్మీక, కాళిదాస, కాణాద, పైల, జెమిని, పరాశర ఆపస్తంభ అది మునులు ఋషులు, యోగులు, కర్మిష్ఠులు, పరివ్రాజకుల, ఆధ్యాత్మికుల వార సత్వాన్ని కొనసాగిస్తూ, దేవతా పూజలతో, ఆధ్యాత్మిక ఆది భౌతిక కార్యక్రమాలను, అక్షయ నిధులైన పురాణ ప్రవచనాలను, క్షేత్ర రాజం పరిరక్షిస్తూనే ఉంది.

ఆ సంప్రదాయ ఆచరణ క్రమంలో "అపర వేదవ్యాసులు"గా పేరెన్నికగన్న రాజన్న శాస్త్రి తన స్వగృహంలో ప్రవచనాలను నిర్వహించగా, దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ఆచార్య దివాకర్ల వెంకటావధాని, తెన్నేటి విశ్వనాథం, విశ్వనాథ సత్యనారాయణ లాంటి మహామహులు ఎందరో, ప్రత్యేకించి ఈ క్షేత్రానికి వచ్చి, రాజన్న శాస్త్రి, భాగవత ప్రవచనాలను విని, ఆధ్యాత్మిక లోకాలలో విహరించి, ఆయనకు ప్రణమిల్లిన సంఘటనలు, క్షేత్ర వాసులకు చర్విత చర్వణలే. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణచే "మ్రోయు తుమ్మెద" లో వర్ణించ బడినట్లుగా, గుండి రాజన్న శాస్త్రి అష్టాదశ పురాణాలను, నిరంతరం అధ్యయనం చేస్తుండగా పాశ్చాత్య పండితులెందరో, పౌరాణిక సందేహ నివృత్తికై శాస్త్రి వద్దకు వెళ్లిన సంఘటనలు, క్షేత్ర వాసులకు నిత్య జ్ఞాపకాలే. సాక్షాత్తు "వేదవ్యాస అవతారం"గా భావించబడే రాజన్న శాస్త్రి విగ్రహ ప్రతిష్ట చేసి, ఆలయం నిర్మించి, నిత్య పూజలు జరపడం విశేషం.

ధర్మపురి క్షేత్రంలో గుండి లక్ష్మీ నరసింహ ఘనాపాఠి లక్ష్మీ నరసమ్మ దంపతులకు 1893 డిసెంబర్ 9న జన్మించిన శాస్త్రి, గుండి పాపయ్య కుటుంబానికి దత్తపుత్రులైనారు. బాల్యం నుండే ప్రహ్లాదాదుల వలె పరమాత్మ చింతనాపరులై, దివ్య ప్రబంధాదుల గానం చేస్తూ, ప్రాథమిక విద్య ఉర్దూ భాషలో జరిగినా, అష్ట వర్షములకే ఉపనయన సంస్కారులై, గాయత్రీ మంత్రోపాసకులై, వేదాధ్యయనాలు తండ్రి వద్ద చేసి, లీలావతి గణిత సాధన, మంథని చెందిన గట్టు కృష్ణశాస్త్రి వద్ద అమర భాష శాస్త్రాలను నేర్చుకున్నారు. అనంతరం వేద వేదాంగ, శాస్త్ర ఆగమ, ప్రస్థాన త్రయ, సాయణ భాష్య, శాంతి పాఠాలను రామాయణ, భారత, భాగవతాది పురాణాలు, ప్రధానంగా భాగవత బ్రహ్మసూత్రాలను కంఠోపాఠంగా చెప్పగలిగిన, అసాధారణ ధారణ శక్తి సంపన్నులైనారు. స్థానిక లక్ష్మీనరసింహ ఆలయంలో, కొంతకాలం నిరంతర భాగవత సప్తాహ యజ్ఞాలను నిర్వహించారు.

ఉష: కాల మందే లేచి, నిత్య గోదావరి స్నానం, సంధ్యావందనం, ధ్యాన, ధారణ, పూజ, ఉపాసన, పారాయణ ఆది సత్కార్యా చరణలు నిత్య కృత్యాలుగా కలిగి ఉండేవారు. సమకాలీన సలక్షణ వేద ఘనాపాటిల సన్నిధిలో, వేదార్థ, ఉపనిషత్, భాష్య ప్రవచనం గావించేవారు. భక్త బృందం సమేతంగా, రాత్రి సత్సంగ, భక్తి మయ జాగరణలు, సంగీత సభలు, సాహితీ గోష్ఠులు, భజనలతో గడిపేవారు. ప్రధానంగా ధర్మపురి దేవస్థానంలో, వైకుంఠ ఏకాదశి, నరసింహ నవరాత్రులు, శివరాత్రులు, ఉగాది, ఆదిగా పర్వదిన వేడుకలను ప్రారంభించి ఆచరింప చేశారు.

పిత్ర స్వార్జితములను, దానధర్మాలకు సన్మానాలకు ధారపోసి, దాన గుణం సంపన్నులైనారు. బాలబాలికలచే, సంస్కృతం మాట్లాడింప చేస్తూ బాలురను శృతి, స్మృతి, పురాణ, కావ్య భక్తిరస ప్రధాన శ్లోకాలు, పద్యాలను కంఠస్తం చేయించేవారు. 1966 విజయదశమి నాడు క్షేత్ర రామలింగేశ్వరాలయంలో, సంస్కృతాంధ్ర డిగ్రీ ప్రాచ్య కళాశాల ప్రారంభించి, ప్రాణ ప్రతిష్ట గావించారు. నాటికీ, నేటికీ ఈ కళాశాల వేలాది మంది భాషా పండితుల తయారీ కేంద్రంగా భాసిల్లుతుండడానికి కారణ భూతు లైనారు . దేశ విదేశీయులు, శాస్త్రి దర్శనం చేసుకొని, పలు సందేహాలు నివృత్తి చేసుకునేవారు. శ్రీ శ్రీ శ్రీ శృంగేరి, కంచి కామకోటి, పుష్పగిరి, హంపి, పీఠాధిపతులు, శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ పెద్ద జీయర్ స్వామి, తదితర జగద్గురు వులు క్షేత్రానికి విచ్చేసిన అన్ని సందర్భాలలోనూ, వారి సన్నిధిన అష్టాదశ పురాణ సందర్భాలను ప్రవచించి, వారిచే సన్మానితులు అయినారు. పి.వి. నరసింహా రావు, బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య తెన్నేటి విశ్వనాథం, విశ్వనాథ సత్యనారాయణ, దివాకర్ల వెంకటావధాని, బిరుదు రామరాజు, మార్కండేయ శాస్త్రి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, మల్లాది చంద్రశేఖర శాస్త్రి తదితరులు, పలుమార్లు రాజర్షి వద్దకు ఏతెంచి పునీతుల మైనా మని భావించి, అపర వేదవ్యాసులుగా కీర్తించిన సందర్భాలు అనేకానేకాలు. 84 సంవత్సరాలు జీవించి, ధర్మపురి వాసులను సన్మార్గమున నడిపి, 1975 మే 30న జీవన్ముక్తులై శివైక్యం పొందారు.

శాస్త్రి మనమడు గుండి విష్ణు ప్రసాద్ చొరవతో, ఆయన సతీమణి ప్రొఫెసర్ వారిజా రాణి సంపాదకత్వంలో, లబ్ద ప్రతిష్టులైన వారి ప్రత్యేక వ్యాసాలతో అపూర్వ, అపురూప, అమూల్య పుస్తకం అచ్చు వేసి, రాజర్షి గురించి పలు అంశాలు పొందు పరచ గలిగారు.

"భగవత్ సాన్నిహిత్య సాధనకు సాధువులే కానక్కరలేదని, కౌటింబిక జీవన విధానంలోనూ, భగవానుని భక్తితో కొలిస్తే, ముక్తి లభించగలదని", కొత్త సంప్రదాయానికి పురుడు పోసి, నిత్య నిరంతర పురాణ ప్రవచనాలు నిత్యానందంగా భావించి, సిద్ధి పొందిన తాపసి రాజ రుషికి గోదావరి తీరాన, రామమందిర సమీపాన, స్థిర విగ్రహ ప్రతిష్ట గావించి, గుడి కట్టి నిత్య పూజలు నిర్వహించడం, ధర్మపురి వాసులు చేసుకున్న పురాకృత సుకృతం.



–ఆర్కె సంగనభట్ల
**9440595494**

## ఆపన్నులకే అండనివ్వాలి! (ఆధ్యాత్మిక చింతన)

ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటేనే పరమాత్ముడు కూడా అనుగ్రహస్తాడు. ఆకలిగొన్నవాడికే అన్నం పెట్టాలి. కడుపు నిండిన వాడికి అన్నం పెట్టడం సరికాదు. విజయం సాధించిన వారినే ప్రజలు వెన్నంటి ఉంటారు. అతడిని అంతా తమవారుగా పొగిడేస్తారు. అలా అతడిని అంటిపెట్టుకుని ఎంతోమంది ఉంటారు. అది లోక సహజం. అపజయం పొందిన వ్యక్తికి ఆసరాగా నిలవడమే నిజానికి గొప్ప విషయం. ఆ సమయంలో వ్యక్తపరచే సంఘీభావం ఓటమి పాలైన మనిషికి వెన్నుదన్ను అవుతుంది. తనకు మానసిక ప్రశాంతత ప్రసాదించిన వ్యక్తిని ఎన్నటికీ మరవడు. జీవితమంటే కష్ట సుఖాల పడుగు పేక. బాధల్లో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వ భావనకు తొలి మెట్టు. కొంతమంది అకారణంగా మాటల ఈటెలతో ఎదుటివారి మనసును గాయ పరుస్తారు. అది వారి నైజం. శారీరక గాయంలా, మానసిక గాయం బయటికి కనిపించదు గాని ఆలోచనలను అస్థిరపరుస్తుంది. అటువంటివారిని కనిపెట్టి ఉపశమనంగా చెప్పే మాటలు మనసు గాయానికి చల్లదనాన్ని ఇచ్చే లేపనమై కర్తవ్యాసక్తులను చేస్తాయి. అందరూ మానసికంగా దృఢంగా ఉండరు. మానసిక అధైర్యులు ఉంటారు. వారిని కనిపెట్టుకుని ఉండాలి. వీలైనంత వరకు వారితో గడుపుతూ మాటల ఉత్ప్రేరకాన్ని అందిస్తుండాలి. మనసు నెమ్మదించిన మనిషికి ఆకాశమే హద్దు. అలాంటి వారే విజయం సాధిస్తారు.

### అక్రమంగా లింగ నిర్ధారణ ద్వారా

# గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

**పరీక్షలు చేస్తున్న ముఠాగుట్టురట్టు**

**18మందిని అరెస్ట్ చేసినట్లు సిపి రంగనాథ్ వెల్లడి**

**హనుమకొండ మే 29 (ప్రజామంటలు):** కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోన గోపాల్‌పూర్ ప్రాంతంలోని వెంకటేశ్వర కాలనీలో లింగ నిర్ధారణ పరీక్షలు పాల్పడుతూ, అవసరమైన వారికి గర్భస్రావాలకు పాల్పడుతున్న ముకాకు చెందిన 18 మంది నిందితులను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, టాస్క్ ఫోర్సు, కే యూ సి పోలీసులు అరెస్టు చేసారు. మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. వీరిని నుండి మూడు లింగనిర్ధారణకు వినియోగించే స్కానర్లు, 18 సెల్‌ఫోన్లు, రూ.73 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో 1. వేముల ప్రవీణ్, 2. వేముల సంధ్యారాణి, 3. డా. బాల్నె పార్ధు, 4. డా. మోరం అరవింద, 5. డా. మోరం శ్రీనివాస్ మూర్తి, 6. డా. బాల్నె పూర్ణిమ, 7. వార్ని ప్రదీప్ రెడ్డి, 8. కైత రాజు, 9. కల్లా అర్జున్, 10.డి. ప్రణయ్ బాబు, 11. కీర్తి మోహన్, 12. బాల్నె ఆశలత, 13. కొంగర రేణుక, 14. భూక్యా అనిల్, 15. చెంగెల్లి జగన్, 16 గన్నారపు శ్రీలత 17. బండి నాగరాజు, 18. కాసిరాజు దిలీప్ మరికొద్ది మంది నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారని పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ వివరాలను వెల్లడించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లింగనిర్ధారణకు పాల్పడుతూ పుట్టబోయే బిడ్డ గురించి తెలుసుకోని అడపిల్ల అయితే గర్భస్రావానికి పాల్పడుతున్నట్లుగా ఫిర్యాదులు రావడంతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, టాస్క్ ఫోర్స్, జిల్లా వైద్య విభాగాలతో ప్రత్యేక దర్యాప్తు చేపట్టడం జరిగింది. పోలీసులు ఆపరేషన్ దేశాయ్ నిర్వహించి అక్రమంగా లింగనిర్ధారణ పాల్పడుతున్నట్లుగా నిర్ధారణకు వచ్చారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ప్రధాన నిందితుడైన వేముల ప్రవీణ్ గతంలో స్కానింగ్ కేంద్రంలో టెక్నిషన్‌గా అక్రమంగా లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడటంతో హనుమకొండ పోలీసులు అరెస్టు చేసారు. విడుదల అయ్యాక కూడా మార్పు రాక ప్రధాన నిందితుడు వేముల ప్రవీణ్ సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం తన భార్య సంధ్యారాణితో కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాల్ పూర్



ప్రాంతంలోని వెంకటేశ్వర కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కొద్ది సిబ్బందితో పోర్టబుల్ స్కానర్ల సహాయంతో స్కానింగ్ కేంద్రాన్ని రహస్యంగా నిర్వహిస్తున్నారు. నిందితుడు వేముల ప్రవీణ్ కొంతమంది ఆర్.యం.పి. లు, పి.ఆర్.ఓ. లు, హస్పటల్ మెనేజ్ మెంట్, సిబ్బంది మరియు కొందరు డాక్టర్లతో కల్సి ఒక నెట్వర్క్ గా ఏర్పాటు చేసుకొని తాను రహస్యంగా నిర్వహించే స్కానింగ్ సెంటర్కు లింగ నిర్ధారణకు వచ్చే మహిళలకు లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి పుట్టబోయే బిడ్డ గురించి తెలుసుకొని ఆడపిల్ల అయితే గర్భస్రావం కోసం ఈ ముఠాకు చెందిన హస్పటల్స్ హనుకొండలోని లోటస్ హస్పటల్, గాయత్రి హస్పటల్, నెక్కొండ లోని ఉపేందర్ (పార్థు) హాస్పటల్, నర్సంపేట్ లోని బాలాజీ మల్టీ స్పెషాల్టీ హస్పటల్స్ కు పంపేవాడు. గర్భవతులకు సంబంధిత హస్పటల్లోని డాక్టర్లు, సిబ్బంది అక్రమంగా గర్భస్రావాలను చేసేవారు. ఇందుకోసం బాధితుల నుండి ఫీజుల రూపంలో వసూళ్ళ చేసిన డబ్బులను ఈ ముఠా సభ్యులు కమీషన్ల రూపంలో వాటాలు



పంచుకునేవారు. ఒక్కొక్క గర్భస్రావానికి రూ. 20 వేల నుండి రూ. 30 వేల వరకు డబ్బులు వసూలు చేసేవారు. ఇప్పటి వరకు ఈ ముఠా వందకు పైగా గర్భస్రావాలకు పాల్పడినట్లుగా గుర్తించడం జరిగింది. ఈ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన అదనపు డిసిపి పుష్పా, టాస్క్‌ఫోర్స్ విసిపి జితేందర్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు సుజాత, శ్రీనివాస్ రావు, జనార్ధన్ రెడ్డి, వినయ్ కుమార్, ఎస్.ఐలు ఫసీయుద్దీన్, మల్లేశం, శరత్ కుమార్, ఏ.ఏ.ఓ. సల్మాన్స, ఏ.హెచ్.టి.యు. సిబ్బంది ఎ.ఎస్.ఐ భాగ్యలక్ష్మి, హెడా రానిస్టేబుల్ సమీయుద్దీన్, కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, సైబర్ క్రైం సిబ్బంది కిషోర్ కుమార్, రాజు, అంజనేయులు, రజియా సుల్తానా, టాస్క్ ఫోర్స్ సిబ్బంది శ్యాంసుందర్, సురేష్, ప్రభాకర్, కమల వనంత, హెూంగార్డ్ రవీందర్, చైల్డ్ కోఆర్టినేటర్లు కృష్ణమూర్తి, కృతిలను సీపీ అభినందించారు.

# మండుతున్న ఎండలతో ప్రజల బెంబేలు

**జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు**

**నిజామాబాద్,మే29(ప్రజామంటలు):** జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల నుంచి 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు



ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల నుంచి 43 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాఖుష్యంగా మారుతున్నాయి. మున్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. మార్చి నెలలో 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదైనా, ఇటీవల కురిసిన అడపాదడపా వానలతో వాతావరణం చల్లడింది. కానీ గత నాలుగు రోజులుగా సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడ 25 డిగ్రీలకు పైగానే నమోదు అవుతుండడంతో ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రాత్రిళ్లు చల్లగా, మధ్యాహ్నం ఎండలు తీవ్రంగా ఉంటే, అలాంటి వాతావరణంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

# తెలంగాణపై కక్ష కట్టిన మోడీ

**సీలేరు ఆంధ్రాకు అప్పగించి మోసం**

**మండిపడ్డ మంత్రి జగదీశ్ రెడ్డి**

**యాదాద్రిభువనగిరి,మే29(ప్రజామంటలు):** కరెంటు లేక ఇబ్బందులు పడుతున్న తెలంగాణకు 500 మెగావాట్ల సీలేరు పవర్ ప్రాజెక్ట్ ను రాకుండా ఆంధ్రకు అప్పజెప్పిన ఘనత బీజేపీ పార్టీ, ప్రధానమంత్రి మోడీదని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు తెలంగాణ అభివృద్ధి చూడలేక మోడీ క్షక గట్టారని మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించారు.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో సోమవారం రూ. 8.5 కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుని పరిపాలన ప్రారంభం చేసుకున్నామో లేదో.. వారం గడకముందే ఏడు మండలాలను ఆంధ్రలో కలిపిన కచ్చిదారి మోడీ అని మంత్రి ఆరోపించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర పరిపాలన జరగాలంటే జిల్లాలో కలెక్టర్లు, ఎస్పీలు తెలంగాణకు చెందిన వాళ్లను కేటాయించండి అని ముఖ్యమంత్రి పదిసార్లు తిరిగాడని..పది లేఖలు పెట్టినా అధికారుల కేటాయింపు కోసం సంతకం పెట్టడానికి మోడీకి ఏడాది సమయం పట్టిందని జగదీష్ రెడ్డి గుర్తు చేశారు. ప్రధానమంత్రి 9 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన ఏ ఒక్క సందర్భంలోనైనా ఒక్క రూపాయి నిధులు ఇచ్చాడా.. ఒక పథకం పేరుతోనైన ప్రజలు గుర్తు చేసుకోలేదని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ద్రోహులు.. తెలంగాణను చూడడమే ఇష్టం లేని దుష్ట శక్తులు ఈ రోజు కాంగ్రెస్ పీసీసీ చీఫ్ ఉన్నారని ఎద్దేవ చేశారు. ఆనాడు చంద్రబాబును మెదక్ జిల్లా పర్యటనలో రానివ్వము అని



ప్రజలు అడ్డుకుంటే ఓ పిట్టల దొరలాగా తుపాకి పట్టుకొని తిరిగినోడు రేవంత్ రెడ్డి అని మంత్రి జగదీష్ రెడ్డి ధ్వజమెత్తారు.

### రాజన్న దర్శనం కోసం

# పోటెత్తిన భక్త జనం

**కోడెమొక్కులు తీర్చుకునేందుకు బారులు**

**వేములవాడ,మే29(ప్రజామంటలు):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. రాజన్నకు ఇష్టమైన సోమవారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు.



వరుసగా ఆదిసోమవారాలు రద్దీ పెరిగింది. వారాంతంతో పాటు సెలువులు కూడా కలసి కావడంతో భక్తులు భారీగా తరలిచ్చారు. ఆలయం లో స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్నారు. దర్శనంతో పాటు కోడె మొక్కులు చెల్లించుకున్నారు. తొలుత ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించి క్యూలైన్లలో ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. వేసవి సెలవులు పూర్తవుతున్నందున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు రాజన్న సన్నిధికి తరలివచ్చారు. సోమవారం స్వామివారి దర్శనం కోసం ఆదివారం సాయంత్రమే చేరుకున్నారు. ఆలయ కల్యాణ కట్ట వద్ద భక్తులు తలనీలాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి ఎంతో ఇష్టమైన కోడెమొక్కు చెల్లించుకునేందుకు భక్తులు బారులుదీరారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు రద్దీగా మారాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రసాదాలను కూడా అందుబాటులో ఉంచారు.

## ముగిసిన సిఎం జగన్ ఢిల్లీ పర్యటన

**అమరావతి,మే29(ప్రజామంటలు):** ఏపీ సీఎం జగన్ ఢిల్లీ పర్యటన ముగిసింది. సోమవారం ఉదయం ఆయన ఢిల్లీ నుంచి విజయవాడకు చేరుకున్నారు. మూడు రోజుల పర్యటనలో నీతి అయోగ్ పాలక మండలి సమావేశం జరిగింది. పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జగన్ హాజరయ్యారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, హోంమంత్రి అమిత్ షాలతో సీఎం జగన్ విడివిడిగా భేటీ అయ్యారు. గత రాత్రి పొద్దుపోయిన తర్వాత హోం మంత్రి అమిత్ షాను ఆయన నివాసంలో జగన్ కలిశారు. సుమారు 45 నిమిషాల పాటు అమిత్ షా నివాసంలో ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా పోలవరం అంచనాలకు తగ్గట్లుగా నిధులు విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు.

# అడుక్కోవడం ఆపి అధికారం కోసం పోరాడండి

**తళిత బందు బొక్కకోసం ఆశపడొద్దు**

**ఎస్సీలకు తీన్మార్ మల్లన్న పిలుపు**

**హైదరాబాద్,మే29(ప్రజామంటలు):** అడుక్కోవడం ఆపి అధికారం కోసం పోరాడాలని దళితులకు తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. ఎస్సీ ఉపకులాలు డిమాండ్ల కోసం అడుక్కోవడం ఆపి అధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక ధర్నాలో పాల్గొన్న ఆయన.. రాష్ట్రంలో ఏ ఒక్క రాజకీయ నాయకుడు ఉప కులాలను పట్టించుకోవడం లేదన్నారు. దళితులను ఓటుబ్యాంకుగా చూస్తూ మోసం చేస్తున్నా..గుర్తించక పోవడం దౌర్భాగ్యం అన్నారు. ఈ క్రమంలో దళితబంధుపేరుతో మోసం చేస్తున్నారని సీఎం కేసీఆర్ పై తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. కేసీఆర్ ఏ ఒక్కరికి దళిత బంధు ఇవ్వరని .. ఎస్సీ ఉపకులాలకు అసలే ఇవ్వరన్నారు. ఎస్సీ ఉపకులాల వాళ్ళు గోల్కొండ వరకు దేకినా కేసీఆర్ దళితబంధు ఇవ్వడన్నారు. కేసీఆర్ వేసిన దళితబంధు ఉచ్చులో ఎస్సీ ఉపకులాలు పడ్డాయని చెప్పారు. సిద్దిపేటలో పుట్టిన కేసీఆర్ గజ్వేల్‌లో పోటీ చేయడం, హైదరాబాద్ లో పుట్టిన కవిత నిజామాబాద్‌లో పోటీ చేయడం సంచారమేనని విమర్శించారు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి



కూడా సంచార జీవులేనని విమర్శించారు. ఈ రాజకీయ నాయకులకు, ఎస్సీ ఉపకులాలకు తేడా లేదన్నారు. ఎస్సీ ఉపకులాలను ఓసీలలో కలపాలని కేసీఆర్ ను డిమాండ్ చేయాలని.. అపుడే ఆత్మగౌరవం దక్కుతుందన్నారు. వెలమ కులస్థులు ఎప్పుడైనా ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేశారా అని ప్రశ్నించారు. తెలంగాణలో బాలసంతల గుడిసెల కంటే...వెలమల ఇల్లే తక్కువ ఉన్నాయన్నారు. ఓటు హక్కు లేకపోతే తమను ఏ రాజకీయ పార్టీ పట్టించుకోదని.. ఓటును అమ్ముకోవద్దని సూచించారు.

# అన్ని వర్గాలను అభివృద్ధి కెసిఆర్ లక్ష్యం

**కాళేశ్వరంతో తీరిన నీటిగోస: బిగాల**

**నిజామాబాద్,మే29(ప్రజామంటలు):** తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దని ఎమ్మెల్యే బిగాల గణేశ్ అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నది తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భజలాలలు పెరిగాయన్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి



అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. ఇకపోతే : దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించాలని అన్నారు. రసాయనిక ఎరువులు మితిమీరి వాడితే భూమి సారం కోల్పోతుందని చెప్పారు. రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. పంటకు ముందు జీలుగ విత్తనాలు చల్లి పూత దశలో కలియదున్ని భూమిని సారవంతం చేసుకొని సాగు చేయాలని తెలిపారు. రసాయనిక ఎరువులు తక్కువ వాడి ఎక్కువ దిగుబడి సాధించాలని ఈ సందర్భంగా చెప్పారు.



### మైసూర్ సమీపంలో

# ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు చిన్నారులు సహా పది మంది మృతి**

**బెంగళూరు,మే29 (ప్రజామంటలు):** మైసూర్ సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నా రులతో సహా పది మంది మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మైసూర్ సమీపంలోని త్నర్సింగ్‌పురాలో ఇన్నోవా కారు, బస్సు ఢకొ?న్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా పదిమంది మృతి చెందారు. కారులో ఉన్న ఓ వ్యక్తి బయపటడి చికిత్సపొందుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కారులో మృతదేహాలను పోలీసులు బయటకు ప్రయత్నం చేస్తున్నారు.

## గౌహతిలో అర్ధరాత్రి ఘోర ప్రమాదం

**ఏడుగురు మృత్యువాత**

**గౌహతి,మే29(ప్రజామంటలు):** అసోం జధాని గౌహతిలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, మరికొందరికి గాయాలు అయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి గౌహతిలోని జలుక్‌బరి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో ఏడుగురు మరణించారని గౌహతి జాయింట్ పోలీస్ కమిషనర్ తుబే ప్రతీక్ విజయ్ కుమార్ చెప్పారు.ప్రాథమిక విచారణ ప్రకారం మృతులు విద్యార్థులని ప్రతీక్ పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామని పోలీసులు చెప్పారు. అతి వేగంగా వచ్చిన కారు గూడ్స్ వాహనాన్ని ఢీకొందని పోలీసులు వివరించారు.

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో ప్రాణహాని

**విమెన్ కమిషన్‌లో మహిళ ఫిర్యాదు**

**మంచిర్యాల,మే29(ప్రజామంటలు):** బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో ప్రాణహాని ఉందని ఓ మహిళ నేషనల్ విమెన్ కమిషన్ కు ఫిర్యాదు చేసింది. సెజల్ అనే మహిళ ఆరిజిన్ డెయిరీ కో డైరెక్టర్ పని చేస్తోంది. అయితే ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తమను బ్లాక్ మెయిల్ చేస్తూ.. పోలీసులతో వేధింపులకు గురి చేస్తున్నాడని ఆమె తెలిపింది. ఎమ్మెల్యేపై తెలంగాణ పోలీసులకు చాలా సార్లు కంప్లయింట్ చేశామని.. ఎమ్మెల్యే తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని కంప్లయింట్ రిజిష్టర్ కానివ్వకుండా చేశాడని సదరు మహిళ వెల్లడించింది. ఈ మేరకు బాధితురాలు మే 29వ తేదీ సోమవారం ఢిల్లీలోని విమెన్ కమిషన్ కు ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసింది. తనకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని విమెన్ కమిషన్ హామీ ఇచ్చిందని బాధితురాలు వెల్లడించింది. సదరు మహిళ ఈ విషయాన్ని ఓ వీడియో ద్వారా పేర్కొంది. 'తప్పు చేసింది ఎమ్మెల్యే అయినా.. ఎవరైనా వదిలిపెట్టేదిలేదు గుర్తుపెట్టుకోండి..ఇకనైనా ఎమ్మెల్యేగారు మీ అనుచరులతో బెదించండం..వేధింపులకు గురిచేయడం ఆపితే మీకే మంచిది' అని బాధితురాలు హెచ్చరించింది. అయితే బాధితురాలి ఫిర్యాదుతో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను విచారించేందుకు విమెన్ కమిషన్ నోటీస్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# ధరణిపేరుతో భూ సమస్యలు

**రైతుబంధుతో బీడుభూములుగా మార్చే కుట్ర**

**త్రిపుల్ ఆర్ బాధితుల ధర్నాలో గద్దర్**

**యాదాద్రి భువనగిరి,మే29(ప్రజామంటలు):** ధరణి పేరుతో తెలంగాణలో పెద్ద కుట్ర జరిగిందని ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నారు. అలైన్మెంట్ మార్చాలని త్రిబుల్ ఆర్ బాధిత రైతులు యాదాద్రి



భువనగిరి జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద సోమవారం రెండు రోజుల రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా తొలి రోజు దీక్షలో గద్దర్ పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. భూ సమస్య తెలంగాణ సమస్య అన్నారు. దీన్ని పరిష్కరించకుండా ప్రభుత్వం తనకు అనుకూలంగా మార్చుకుందని అనినారు. నిజాం ఉన్నప్పటి నుంచి ఇక్కడ భూమి సమస్య ఉందన్నారు. పంట పెట్టుబడి సాయం పేరుతో బీడు భూములుగా మార్చారని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని గద్దర్ ఆరోపించారు. బీడు భూములను కార్పొరేట్ కు ధారాధత్తం చేశారని వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ లో కూడా భూ పోరాటాలు జరిగాయి..ప్రపంచ యుద్దాలు కూడా భూమి కోసమే జరిగాయని గద్దర్ గుర్తు చేశారు. తెలంగాణలో గత 10 ఏళ్ల కాలంలో రైతులకు, నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని వాపోయారు. భువనగిరి సభ తర్వాత తెలంగాణ సాయుధ పోరాటం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం మొదలైందన్నారు. ఓటు అనే ఆయుధంతో పోరాడండి, విప్లవాన్ని తీసుకురండి అంటూ పిలుపునిచ్చారు. పార్లమెంటులో రైతు చట్టాలు చేస్తే, పంజాబ్ రైతులు పోరాటం చేసి రద్దు చేయించారు.. అదే విధంగా తెలంగాణలో భూసేకరణ జీవోను రద్దు చేయిద్దాం.. భూములు కోల్పోతున్న రైతులకు భూమి ఇవ్వాలని కోరుతున్నామని గద్దర్ పేర్కొన్నారు.

## పొలంలో విమాన ఆకారంలో డ్రోన్

**నల్లగొండ,మే29(ప్రజామంటలు):** జిల్లాలోని శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో డ్రోన్ కలకలం రేగింది. విమానం ఆకారంలో డ్రోన్ పొలాల్లో లభ్యమైంది. గొర్రెలకాపరికి డ్రోన్ కనిపించడంతో గ్రామస్తులకు తెలియజేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రోన్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరు ఆపరేట్ చేశారు? అన్న దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.అయితే అందులో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని గుర్తించారు.



## లేబర్ కార్డు గురించి తెలియపరిచిన వనపర్తి రాజకుమార్

ఎల్కతుర్తి మే 29 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం ఆరేపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం శ్రమ శక్తి అవార్డు గ్రహీత వనపర్తి రాజ్ కుమార్, గ్రామ సర్పంచ్ బూరుగుల రామారావు కలిసి ఉపాధి హామీ పనులు దగ్గరికి వెళ్ళి తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కల్పిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఈ-శ్రమ్ మరియు లేబర్ కార్డు గురించి కార్మికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు ఉండాలని సర్పంచ్ బూర్గుల రామారావు కోరారు గ్రామస్థులు, ఉపాధిహామీ కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



న్యూ కాకతీయ హై స్కూల్ జనగామ 2002-03 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం. పాల్గొన్న ప్రిన్సిపాల్ ఐ. వెంకటరెడ్డి, విజయపాల్ రెడ్డి, ప్రసాద్, వేణుమాధవ్, రమేష్, రమేష్ పిటి లక్ష్మణ్, సంతోష్, విష్ణు, వంశీ పూర్వ విద్యార్థిని విద్యార్థులు.

## భారతదేశ దర్శనం

(కవిత)

తమ్ముడూ! నాతో రా
అడుగడుగునా
ఈ ధరిత్రి నిండా
విలువల నిధులున్నాయి
సాగరాల అరచేతులు
ఆసరా ఇరువైపులా
అంతేనా అటు తలపైకెత్తు నిటారుగా నిలబడ్డ శ్వేతసౌధం
ఈ దేశపు మనస్సు!
హిమవన్నగం!
ఆకుపచ్చ పంట పొలంలా పరుచుకున్న చరిత్ర మాగాణంలోకి
తీయటినీరై సంస్కృతి
ప్రవహిస్తోంది
కోట్ల సంవత్సరాల
పరిణామ క్రమంలో
ప్రభవించిన మహత్తర భిత్తిక విశ్వమంతా జ్ఞాన కిరణాలను నింపిన
వెలుగు ముద్ద!
భరతుని పేరున వెలిసిన
అనేక జాతుల పుష్పమాల
వందల కొలది రాజ్యాల మూట
భిన్న భాషల సువాసనలు
పరిమళిస్తున్నజి
ఆర్యావర్త దక్షిణాపథములు
క్రీస్తుకు ముందే వేల ఏండ్ల క్రితమే నాగరికత అంకురాలు మొలిచిన
సౌందర్య సీమ!



రచన: పానుగంటి రామమూర్తి, జనగామ

## కోరుట్లలో ఉద్రిక్తత

### గుడిసెల కోసం పోరాటం

### పేదల కోసం ఇళ్ల స్థలాల కేటాయించాలని సీపీఎం డిమాండ్

కోరుట్ల టౌన్ మే 29 (ప్రజామంటలు): గత 55 రోజులుగా సీపీఎం ఆధ్వర్యంలో పేద ప్రజలు ఇళ్ల స్థలాల కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో కోరుట్లలో మహిళలు చేపట్టిన గుడిసెల సాధన పోరాటం నేపథ్యంలో సోమవారం పలువురు సిపిఎం నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనితో గుడిసెల కోసం పోరాటం చేస్తున్న పేద ప్రజలు వారి అరెస్టుకు నిరసనగా ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడానికి ర్యాలీగా ముట్టడికి వెళుతున్న నేపథ్యంలో పోలీస్‌లు అడ్డు కోవడంతో ఉద్రిక్తత వాతా వరణం నెలకొంది. పట్టణం లోని జంబి గద్దె సమీప ంలోని ప్రభుత్వం భూమి వద్ద గత 55 రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని చేపడు తుండగా,



సోమవారం ఉదయం పోలీసులు పలువురు సిపిఎం కార్యకర్తలను అదుపులోకి తీసుకుని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిపిఎం నాయకులు, మహిళలు అరెస్టు చేసిన తమ నాయకులను వెంటనే విడుదల చేయాలంటూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులు ఆందోళన చేస్తున్న నాయకులు, మహిళలను అదుపు చేసేందుకు ప్రయత్నించగా, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో కాసేపు మహిళలు, పోలీసుల మధ్య పెనుగులాట చోటుచేసుకుంది. దీంతో ఆందోళన చేస్తున్న మరికొంత మంది సిపిఎం నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కాగా పలువురు మహిళలు మాట్లాడుతూ.... ప్రభుత్వ భూమిలో ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని తాము గత 55 రోజులుగా ఆందోళన చేస్తున్నామని అయినప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవ్వరు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తరపున పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పేదలు. మహిళలు అధిక సంఖలో పాల్గొన్నారు.

# దళితుల భూముల్లోనే ఎర్రజెండాలు..?

### అక్రమ వసూళ్ల కోసమే ఇళ్ల స్థలాల డ్రామాలు

### దళితుల భూముల జోలికొస్తే ఊరుకోం

### బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

కోరుట్ల టౌన్ మే 29 (ప్రజామంటలు): దళితుల భూముల్లోనే ఎర్రజెండాలు పాతుతారా? అని దళిత సంఘం నాయకుడు బద్ది మురళి సిపిఐ నాయకులను ప్రశ్నించారు. ఆదివారం కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎకిన్ పూర్ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గత రెండు రోజుల క్రితం సిపిఐ నాయకులు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని సమావేశం ఏర్పాటు చేసి, తమ గ్రామం శివారులో గల ప్రభుత్వ భూమిలో ఎర్ర జెండాలు పాతారని ఆరోపించారు. ఈ భూమి గతంలోని దళితులకు పట్టాలు ఇచ్చారని ఈ భూమిలో వర్షాధార పంటలు సాగు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ భూమిలో సిపిఐ నాయకులు ఎర్రజెండాలు పాతడం ఏమిటని ప్రశ్నించారు. గత రెండు నెలలుగా కోరుట్ల పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలో కూడా ఈ విధంగానే స్థలాలు ఇప్పిస్తామని పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పేద ప్రజల నుండి రూ. 500 నుండి రూ 2,500 వరకు వసూలు చేశారని ఈ డబ్బంతా ఏం చేశారని ప్రశ్నించారు. ఇండ్లు లేని వారిని గుర్తించి ప్రభుత్వం యంత్రాంగమే ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని ఈ విధంగా చేయడం వల్ల పేదలకు అన్యాయమే



జరిగిందన్నారు. సిపిఐ పార్టీకి చెందిన నాయకుడు న్యాయ వ్యవస్థ తెలిసిన వాడని పేద ఇండ్లు లేని ప్రజలకు ఇళ్ల స్థలాలు ఏ విధంగా ఇప్పించడమో ఆయనకు తెలియదా అని అన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతోనే ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఇల్లు లేని పేద ప్రజలు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి కానీ ఇలాంటి అక్రమ వసూలు చేసే వారిని నమ్మకూడదని హితవు పలికారు. సిపిఐ నాయకుడు వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని సోమవారం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎర్ర రాజేందర్, బద్ది గంగాధర్, చిన్న పెద్దలు, రవిబాబు, సంజయ్ సంజయ్, రమేష్, గంగాధర్, పత్తిరి అంజమ్మ, బద్ది భవాని, వరిత దళిత సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలు

### ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

అక్కన్నపేట మే 29 (ప్రజా మంటలు): అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో 16 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, గ్రామస్తులు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ గోవర్ధనగిరి గ్రామంలో ఎంతో ప్రాశస్త్యంగల సంజీవరాయ గుట్ట ఉన్నదని కోరిన కోరికలు తీర్చే దేవుడు సంజీవరాయ దేవుడని అన్నారు రానున్న కాలంలో తలాపున గౌరవెల్లి, సంజీవరాయ గుట్టతో గోవర్ధనగిరి గ్రామం మంచి పర్యాటక స్థలంగా మారనున్నదని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు.

గోవర్ధనగిరి గ్రామంతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని హుస్నాబాద్ సభలో మంత్రి కేటీఆర్ ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు.

గ్రామం యొక్క సమగ్ర అభివృద్ధి గురించి ప్రణాళికలు రచించే కేంద్రాలు గ్రామపంచాయతీ భవనాలని ప్రతి గ్రామానికి



గ్రామపంచాయతీ భవనం గుండెకాయ లాంటిదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి గ్రామపంచాయతీ భవనాలు అలాగే గ్రామపంచాయతీ నిర్వహణ కోసం ట్రాక్టర్లు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, సిసి రోడ్లు మురుగునీటి కాలువలు, సామాజిక భవనాలు, విద్యాలయాలు ఇలా ప్రతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, సీఎం కేసీఆర్ అన్నట్టు పల్లెలు ప్రగతికి పట్టుకొమ్మలని, పల్లెలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకోసం సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి ఎన్నో సంక్షేమ పథకాలు నిర్వహిస్తూ దేశంలో ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని ఇదంతా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మరియు తెలంగాణ ప్రజలందరి ఘనత అని ఎమ్మెల్యే అన్నారు.

బొడిగపల్లె నుండి గోవర్ధనగిరి గ్రామం మీదుగా బంజేరుపల్లి వరకు రోడ్డు నిర్మాణం, బతుకమ్మ ఘాట్ నిర్మాణం, దుర్గమ్మ గుడి నిర్మాణం చేపడుతామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వైస్ జెడ్పీ చైర్ పర్సన్ రాయి రెడ్డి రాజిరెడ్డి అక్కన్నపేట్ ఎం పి పి గుగులోతు లక్ష్మి బీలు నాయక్ అక్కన్నపేట్ జెడ్ పి టి సి భూక్యా మంగా శ్రీనివాస్ గోవర్ధన గిరి సర్పంచ్ పీసర సునీత రాములు పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు సరికాదు..

### మాజీ మంత్రి, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి

సికింద్రాబాద్, మే 29 (ప్రజామంటలు): చిరు వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు వేధింపులు నిలిపివేయాలని ఎన్.డీ.ఎమ్.ఏ మాజీ వైస్ చైర్మన్, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. బెల్సన్ తాజ్ హెూటల్ ఎదురుగా మోటార్ వాహనాల రిపేర్ , డెంటింగ్ , పెయింటింగ్ తదితర పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్న వారు స్థానిక ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని మర్రి శశిధర్ రెడ్డి దృష్టికి తెచ్చారు . దీంతో సోమవారం ఆయన ఆ ప్రాంతాన్ని సందర్శించి ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే తో మాట్లాడారు.

గత 50 ఏళ్ల క్రితం ఓల్డ్ జైలు ప్రాంతంలో ట్రాఫిక్ కు ఇబ్బందులు తలెత్తుతున్నాయనే ఉద్దేశ్యంతో వీరిని ఇక్కడికి తరలించారని చెప్పారు . గత 30 ఏళ్ల నుంచి తాను వీరికి అండగా ఉండటంతో పాటు న్యాయ సహాయం అందిస్తున్నామని వివరించారు. 1992 లో రాష్ట్ర హైకోర్టు వీరికి ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ఇక్కడి నుంచి తరలించాలని ఆదేశించిందని, కాని ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు ఇష్టం వచ్చినట్లు వారిని వేధింపులకు గురిచేయడం తగదని చెప్పారు.



నగరంలోని ఎంపిక చేయబడ్డ కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నామని అందులో భాగంగా ఇలా జరిగి ఉండవచ్చని డీసీపీ మర్రికి వివరించారు . పోలీసుల నుంచి అనవసర వేధింపులు లేకుండా చూస్తామని డీసీపీ హామి ఇచ్చారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో అనేక మార్లు జీహెచ్ఎంసీ అధికారులు కూడా వచ్చి వీరిని , ఖాళీ జేయించాలని ప్రయత్నించినా వారికి తాను అండగా ఉన్నానని మర్రి చెప్పారు . ప్రభుత్వం చిరు వ్యాపారుల పొట్టకొట్టే పద్ధతులకు స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు . ఎవరికి ఏ సమయంలో ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని ఆయన చెప్పారు.

వ్యాపారులు కూడా ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి పనులు చేసికోవాలని, రోడ్డుపై వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలిగించడం బాగుండదని వారికి సూచించారు. స్థానిక యూనియన్ నాయకులు హరి, సంజీవరెడ్డి , రవి, బాన్ బీజేపీ నాయకులు విష్ణు , సీకే నర్సింగ్ రావు , దయానంద్, గుంటి సత్యనారాయణ పాల్గొన్నారు .



# రాయపట్నంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి మే 28 (ప్రజా మంటలు): ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) సందర్శించారు.

అక్కడి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి సుమారు నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు లారీలు సకాలంలో రాకపోవడం వల్ల తూకం వేసిన ధాన్యాపు బస్తాలు కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటం జరుగుతుందని, మిల్లర్లు సైతం తాలు తప్ప పేరిట బస్తాకు 3కిలోలు కటింగ్ చేస్తున్నారని,కొనుగోలు కేంద్రాల వద్ద ఏ ఒక్క అధికారి పర్యవేక్షణ లేదని విమర్శించారు.

రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇన్ని కష్టాలు పడుతుంటే మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారని,జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ఒక ప్రత్యేక అధికారినీ ఉంచి ఆ అధికారి పర్యవేక్షణలో ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని,కటింగ్ పేరిట రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నా మిల్లర్ల పైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన బట్ల దినేష్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందెని మొగిలి,కమలాకర్,దేవ వరం,బానిష్ తదితరులు పాల్గొన్నారు..

## వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం

పటాన్‌చెరు మే 29 (ప్రజామంటలు): హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అరుణ జ్యోతి అనే పేద వైద్య విద్యార్థినికి పటాన్ చేరు, ఇస్లాంపూర్ లో ఉంటే మహేశ్వర ప్రైవేటు




మెడికల్ కాలేజ్ ఎం.బి.బి.ఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని దాతల సహకారంతో అందించామని ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. విద్యుత్ శాఖ ఎడిఇ ఇ.అమృత పుట్టిన రోజు సందర్భంగా గత సంవత్సరం కూడా 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. రెండవ సంవత్సరం వైద్య విద్యార్థుల అరుణ్ జ్యోతికి జన్మదిన సందర్భంగా 10వేలు చెక్కు రూపంలో అమృత చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అమృత మాట్లాడుతూ.... వైద్య విద్యార్థినికి అరుణ జ్యోతికీ ఎం.బి.బి.ఎస్. పూర్తి అయ్యేంత వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. అరుణ జ్యోతి ది జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఘనపూర్ "మం" కేంద్రానికి చెందిన ఆరుమూళ్ల ఎల్లయ్య స్వామి కుమార్తె ఆరుమూళ్ల అరుణ జ్యోతి తండ్రి కౌలు రైతు కుమార్తెకు డాక్టర్ చదివించడానికి ఆర్థిక స్థోమత లేక ఎంతో ఇబ్బంది పడు తున్న కుటుంబానికి ట్రస్టు ద్వారా దాతల సహకారంతో ఈ అమ్మా యికి ఆర్థిక సహాయాన్ని అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గురువయ్య, కుళ్ళయి నాయక్, అసిస్టెంట్ ఇంజనీర్ శివాని, ఐశ్వర్య, రాజేష్, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

**జనగామ మే 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,లి సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ శివలింగయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... (జూన్ 11, ఆదివారం) జరిగే పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో సుమారుగా (16) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు 13,314, మంది విద్యార్థులు పరీక్షలకు హాజయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని విద్యుత్, త్రాగు నీరు, తదితర సౌకర్యాలు ఉండేల సరి చూసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఏలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు మధు మోహన్, కృష్ణవేణి, డిఆర్డిఓ రామ్ రెడ్డి, డిపిఓ రంగాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏకె మన్సూరి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , చీఫ్ సుపర్డెంట్స్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

### విశ్వబ్రాహ్మణులను మోసం చేస్తున్న
## టిఆర్ఎస్ ప్రభుత్వం

**ఎల్కతుర్తి మే 29 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని విశ్వబ్రాహ్మణులందరూ జరిగిన రాష్ట్ర మహాసభలో ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు అన్ని కులాలకు మేలు చేసింది కానీ ఒక్క




విశ్వబ్రాహ్మణులకు మాత్రము ఏ రకమైన ప్రత్యామ్నాయం చేయకపోవడంపై విశ్వబ్రాహ్మణులంతా ముక్తకంఠంతో పోరాడాలని రాష్ట్ర మండలాల అధ్యక్షులు జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షుడిని కోరడం జరిగినది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి విశ్వబ్రాహ్మణులకు తగు న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు విశ్వ బ్రాహ్మణుడే అని ప్రభుత్వం మర్చిపోయినది కావున ఇకనైనా వెంటనే విశ్వ బ్రాహ్మణులకు విశ్వబ్రాహ్మణ బంధువు ప్రకటించాలని ముక్తకంఠంతో కోరడమైనది.

## ముత్యంపేటలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం

**మల్లాపూర్ 29 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల లోని ముత్యంపేట ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యంతో ఎప్పుడు



ప్రాణాలు పోతాయని రోడ్డు పక్కనే ఉన్న మిషన్ భగీరథ పైపు పగిలి సుమారు 6 నెలలు అవుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు దీంతో ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు అలాగే బస్సులు తిరిగే రద్దీ రోడ్డుపై ఇలా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు ప్రయాణికులు జంకుతున్నారు. రాత్రివేళ అయితే మరీ ప్రమాదం దీంతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యం విడటం లేదు ఇటు మంచినీళ్ల వృధా తోపాటు అటు ప్రజలకు ప్రమాదం కూడా ఉంది దీనికి స్పందించి అధికారులు వెంటనే పూడికతీత ను పూర్తి చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని ముత్యంపేట గ్రామ ప్రజలు అంటున్నారు.

## గాంధీ ఆసుపత్రిలో వరల్డ్ మెన్స్ట్రువల్ హైజిన్ డే

### పేషంట్లకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

**సికింద్రాబాద్, మే 29 (ప్రజామంటలు) :** వరల్డ్ మెన్ స్ట్రూరల్ హైజిన్ డే (ప్రపంచ రుతు పరిశుభ్రత దినం) సందర్భంగా యంగ్ ఎఫ్.ఐ.సీ.సీ.ఐ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రిలో ఉచితంగా 5000 బయోగ్రేడేబుల్ శానిటరీ ప్యాడ్లను (400 బాక్సులు) గైనకాలజీ



విభాగంలోని పేషంట్లకు ఉచితంగా అందచేశారు. అలాగే గాంధీ ఆసుపత్రిలో కొత్తగా శానిటరీ ప్యాడ్ వెండిగ్ మెషిన్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వై.ఎఫ్.ఎల్.వో చైర్ పర్సన్ ఆర్తిషా, గైనకాలజీ హెచ్.ఓ.డీ డా.సంగీత షా, ఆర్.ఎం.వో డా.జయకృష్ణ, స్మితగోడ, రాధి జైన్, మధులిక అప్పసాని, ఆర్.ఎం.వో.లు, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లింగు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు, ఇద్దరు పరారీ

**హనుమకొండ మే 29 (ప్రజామంటలు):** జిల్లాలో గంజాయి స్మగ్లింగు పాల్పడుతున్న నిందితుడిని టాస్క్ ఫోర్స్, ఆత్మకూరు పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. కాగా వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా పందికుంట గ్రామానికి చెందిన చెక్క కుమారస్వామి (38) సులభంగా డబ్బు సంపాదన కోసం గంజాయి రవాణా ఎంచుకొని స్మగ్లింగ్ కు పాల్పడుతున్న క్రమంలో పోలీసులకు దొరికిన పోయాడు. పోలీసులు ఇతని కారులో నుంచి రూ. 24 లక్షల రూపాయల విలువల గల 120 కిలోలు గంజాయి, ఒక సెల్ఫోన్ ను.. స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ వివరాలను వెల్లడిస్తూ ఇందుకోసం నిందితుడు గత ఎనిమిది సంవత్సరాలుగా ఒడిషా రాష్ట్రంలోని కలిమెల ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయిని కోనుగోలు చేసి దానిని పెద్ద మొత్తానికి ఇతర రాష్ట్రాల్లో విక్రయించేవాడు. నిందితుడు పలుమార్లు ఒడిషా నుండి హైదరాబాద్ కు కూడా గంజాయిని కారులో తరలించాడు. నిందితుడు గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడే సమయంలో పలుమార్లు పోలీసులకు చిక్కడంతో పోలీసులు నిందితుడి జైలుకు కూడా తరలించడం జరిగింది. నిందితుడు మహారాష్ట్ర పూణేలోని ఎరవడా జైలులో 30నెలల పాటు శిక్షను అనుభవించాడు. నిందితుడు జైలు నుండి విడుదలైన అనంతరం అతనిలో ఎలాంటి మార్పు రాకపోకపోగా, తిరిగి మరో గంజాయి స్మగ్లింగ్ కు సిద్ధపడ్డాడు. దీంతో నిందితుడు ఆదివారం రోజు ప్రస్తుతం పరారీలో వున్న మరో నిందితుడు ఒడిషా రాష్ట్రానికి చెందిన గణేష్ అలియాస్ గన్ను వద్ద 120 కిలోల గంజాయిని కొనుగొలు చేసి వాటని రెండు కిలోల చోప్పున ప్యాకేట్ల మార్చి



తన కారులో రహస్యంగా భద్రపర్చి మరో నిందితుడు దుప్పటి మోహన్ అలియాస్ చింటూ సహకారంతో గంజాయిని హైదరాబాద్ కు తరలిస్తున్నట్లుగా టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన సమాచారంతో ఆత్మకూరు పోలీసులతో కలిసి సోమవారం ఆత్మకూర్ మండలం కటాక్షపూర్ చెరువు ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న కారు పోలీసులు ఆపి తనీఖీ చేసే క్రమంలో కారు డ్రైవర్ దుప్పటి మోహన్ తప్పించుకుపోగా ప్రధాన నిందితుడు చెక్కకుమారస్వామి కూడా తప్పించుకునే ప్రయత్నం చేస్తూ పోలీసులకు దొరికి పోయాడు. తదనంతరం అదుపులోకి తీసుకోని కారును తనిఖీ చేయగా కారులో 120 కిలోల గంజాయిని గుర్తించారు.

దీంతో నిందితుడితో పాటు కారు గంజాయిని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసారు. నిందితుడు చెక్క కుమార స్వామిపై గతంలో మహబూబాబాద్, ములుగు జిల్లాలతో పాటు, మహరాష్ట్ర లో కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ గంజాయి స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్సు సిబ్బందిని సీపీ అభినందించారు.

## బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి

### బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టాలి

**నర్మెట్ట మే 29 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్లో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షుడు ధారవత్ రాజు నాయక్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు భాగ్యనగర్ ఇంచార్జ్ కెవిఎల్ ఎన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ఒక సైనికునిల పనిచేసి మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం లక్షలాదిగా నిధులు ఇస్తున్నప్పటికీ కేంద్రంపై బీఆర్ఎస్ ప్రభుత్వం బురద జల్లే



ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఎన్నికల సమయం ఆసన్నం అవుతున్న తరుణంలో బూత్ స్థాయిలో బిజెపి నాయకులు ప్రజల మధ్యలో ఉండి బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కెసిఆర్ తన కొడుకు కేటీఆర్ ని ముఖ్యమంత్రి చేస్తానన్న కళా కలగానే మిగిలిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం శర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు షాతేల్లి రాజు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైరగోని ఆంజనేయులు, మైనార్టీ ముర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ నరేష్, మండల కార్యదర్శులు ధరావత్ వినోద్, గంగం ప్రభాకర్రెడ్డి, మండల అధికార ప్రతినిధి మంద వాసుదేవా రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోపాల చారి, దళిత మూర్చ మండల అధ్యక్షులు గూటం విష్ణు, గ్రామ శాఖ అధ్యక్షులు లొంక కృష్ణమూర్తి, కిరణ్, రాములు, బిజెపి నాయకులు కొమురవెల్లి, మోహన్, రాజు, భూక్య రవి, ఆంజనేయులు, సాయి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎగురబోయేది కాషాయ జెండానే

### హుస్నాబాద్ గడ్డ... బిజెపి అడ్డా...

### హుస్నాబాద్ ఎమ్మెల్యే స్థానికేతరుడు కాబట్టే అభివృద్ధి శూన్యం

### ప్రతి కార్యకర్త కాషాయ సైనికుడిగా పని చేయాలి

### జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

**భీమదేవరపల్లి మే 29 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండలం కార్యవర్గ సమావేశం పైడిపల్లి పృథ్వి రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ములకనూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో కాషాయ జెండా ఎగరబోతుందనీ ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై ప్రజల దగ్గరకు వెళ్ళి నరేంద్రమోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు పోతుంటే, ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, లక్షల కోట్లు దోచుకుంటున్నారనీ విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గం



ఎమ్మెల్యే స్థానికేతరుడు కనుకనే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెయ్యడం లేదనీ అన్నారు. గ్రామాలలో 15, 16 వ, ఫైనాన్స్ నిధుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కుంటుపడిస్తూ, స్థానిక ప్రజా ప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తు బిఆర్ఎస్ రాక్షస ఆనందం పొందుతుందనీ అన్నారు. అనంతరం మండల కార్యవర్గ సమావేశంలో రాజకీయ తీర్మానం చేస్తూ, ప్రథమంగా ముల్కనూర్ లో హాస్పటల్ ను కేటాయించి పేద ప్రజలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో 10 రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జువ్వడి నరసింగరావు, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి, ఊసకోయిల ప్రకాష్, గండుసారయ్య, ప్రధాన కార్యదర్శులు గుండెల్లి సదానందం, గోదల సంపత్, జిల్ర సతీష్, అంబీర్ కవిత, పిల్లి రవీందర్, ఊరడి యుగేందర్ రెడ్డి, పెద్ది శివ, ఉప్పుల కుమార్, లింగయ్య గౌడ్, వొద్దుల సంపత్, మీస మహేష్, కర్ణాకర్, బైరి మాదవి, వెంకటయ్య, తాళ్లపెల్లి సతీష్ గౌడ్, పోడేటి బిక్షపతి, పాపారావు, ఉదయ్, బోనగిరి శ్రీనివాస్, సింగం రాజేందర్, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వర్టికల్స్‌పై జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం

**జగిత్యాల మే 29 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్



ఓ) వర్టికల్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు మాట్లా డుతూ.... స్టేషన్ హౌస్ ఆఫీసర్ వర్టికల్స్ కి సంబందించి అధికారులు అన్నివిభాగాల పనితీరు పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి, ప్రతి విభాగం పని తీరును పర్యవేక్షించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులపై ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలని ప్రస్తుతం పోలీస్ శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరిగిందని, ప్రతి పోలీసు అధికారి శ్రద్ధతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని అన్నారు. వివిధ విభాగాల విధినిర్వహణ సందర్భంగా ఎలాంటి సందేహాలు తలెత్తిన పై అధికారులకు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలపై సత్వరం స్పందిస్తూ మెరుగైన సేవలను అందించడం ద్వారానే పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందని



పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల లోని అన్ని విభాగాల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వేగవంతంగా పనిచేయడం ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయనే విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. 5 ఎస్ కార్యక్రమం అమలు తీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల ఆవరణను ఆహ్లాదకరంగా రూపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. నరేష్, అశోక్, సందీప్, రామకృష్ణ, సదాకర్ ఆర్ఎస్ఐ దినేష్ మరియు డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.



### గ్రానైట్ క్వారీకి
## అనుమతులు ఇవ్వొద్దు

### ఎంపీటీసీ వల్లపురెడ్డి రమాదేవి

### జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కు వినతి పత్రం అందజేత

**ధర్మసాగర్ మే 29 (ప్రజామంటలు):** మండలం లోని నారాయణగిరి గ్రామంలో నూతన గ్రానైట్ క్వారీకి అనుమతులు ఇవ్వొద్దని ఎంపీటీసీ వల్లపురెడ్డి రమాదేవి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీటీసీ రమాదేవి, గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, మత్స్యకారులు, గొల్ల కురుమ సభ్యులు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కి వినతి పత్రం అందజేశారు. గ్రానైట్ తవ్వకాల వల్ల ప్రకృతిలో కాలుష్యం పెరుగుతుందని, అలాగే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కోల్పోతామని ఎంపీటీసీ రమాదేవి పేర్కొన్నారు. గ్రానైట్ తవ్వకాలు జరిపే నదిమిబొడు చుట్టూ ప్రక్కల వందల ఎకరాల్లో రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. రైతులకు క్వారీ వల్ల తీవ్ర నష్టం ఏర్పడుతుందని అన్నారు. అలాగే గుట్ట చుట్టు ఆరు చెరువు కుంటాలున్నాయని వాటితో సుమారు 700 కుటుంబాలు మత్స్యకారులు, గొర్రెలు, మేకలు కాచుకుంటు గొల్ల, కురుమలు జీవనోపాధిని పొందుతున్నారని తెలిపారు. క్వారీ ఏర్పాటుతో వందల కుటుంబాలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. గ్రామస్థుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని గ్రానైట్ క్వారీ కి అనుమతి నిరాకరించాలని కోరారు. అనంతరం ధర్మసాగర్ తహసీల్దార్ రజనికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మాధికంటి రాజయ్య, ఉప సర్పంచ్ పుట్ట వెంకట్రాజం, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భాషబోయిన రాజయ్య, వార్డు సభ్యులు గంటే సరిత, కుందేళ్ళ రేణుక, అనూష, గొల్ల కురుమ సంఘం సభ్యులు, రైతులు , ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

**ఇబ్రహీంపట్నం మే 29 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుండి జూన్ 22 వరకు చేయబోవు కార్యక్రమాలు గురించి మండల పరిషత్ ఇబ్రహీంపట్నం కార్యాలయంలో మండల ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు, అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.


మండల అధ్యక్షురాలు జాజాల భీమేశ్వరి జగన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతిరోజు నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అంశము పైన సమీక్ష చేశారు. సమావేశంలో ఏ పి డి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలే శివాజీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కటకం ప్రభు, మండల పంచాయతీ అధికారి దొంద కృపాకర్, గౌరవ మండల ఎంపిటిసిలు, గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# మేమ్ ఫేమస్.. రాజమౌళి కూడా ఫిదా!





ఈ మధ్యకాలంలో వచ్చిన సినిమాల్లో ఎక్కువ పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిన సినిమా మేము ఫేమస్. ఈ సినిమా ఈ నెల 26వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా మంచి పాజిటివ్ టాక్ తో సినిమా దూసుకుపోతోంది. సినిమా చాలా బాగుందనే కామెంట్స్ బాగా వినపడుతున్నాయి.

మూవీ ఎంత పాజిటివ్ టాక్ వచ్చినా చాలా మంది నెటిజన్లు హీరో కమ్ డైరెక్టర్ సుమంత్ ప్రభాస్ ని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. ఈక్రమంలో తాజాగా ఈ మూవీపై దర్శకధీరుడు రాజమౌళి స్పందించారు. మూవీ బాగుందని కామెంట్స్ చేయడంతో పాటు సుమంత్ పై ప్రశంసల వర్షం కూడా కురిపించారు. 'చాలాకాలం తర్వాత థియేటర్ లో మంచి సినిమాను ఎంజాయ్ చేశాను. ఈ అబ్బాయి సుమంత్ కోసం ఈ సినిమా చూడొచ్చు. నటుడిగా దర్శకుడిగా సుమంత్ కి మంచి భవిష్యత్తు ఉంది. అన్ని పాత్రలు చాలా చక్కగా డిజైన్ చేశారు.నటీనటులు చాలా సహజంగా నటించారు. ముఖ్యంగా అంజి మామ క్యారెక్టర్ చాలా బాగుంది. యువతను ప్రోత్సహించాలి. ధమ్ ధమ్ చేయకూడదు' అంటూ రాజమౌళి ట్వీట్ చేయడం విశేషం.

మూవీ విడుదలకు ముందు మహేష్ కూడా తన ట్విట్టర్ లో ఈ మూవీ గురించి ప్రస్తావించారు. మేము ఫేమస్ సినిమా చూశానని చాలా అద్భుతంగా ఉందని మహేష్ ట్వీట్ చేయడం విశేషం. హీరో డైరెక్షన్ నటీనటుల నటన అద్భుతమని ఆయన ఈ మూవీపై పొగడ్తల వర్షం కురిపించారు. ముఖ్యంగా హీరో కమ్ డైరెక్టర్ సుమంత్ ప్రభాస్ టాలెంట్ కి మహేష్ ఫిదా అయిపోయారు. అదే విషయాన్ని ఆయన ట్విట్టర్ లో చెప్పారు. మూవీకి ముందు చాలా మంది హీరోలతో ప్రమోట్ చేయించారు. రిలీజ్ సమయంలో మహేష్ తో రిలీజ్ తర్వాత రాజమౌళితో ప్రమోట్ చేయిస్తున్నారా అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం మూవీ నిజంగానే బాగుందని చెబుతున్నారు. నెగిటివిటీ ఎలా ఉన్నా మూవీ మాత్రం హిట్ టాక్ తో ముందుకు దూసుకుపోతోంది.

# నిఖిల్ ప్రధాన పాత్రలో ది ఇండియా హౌజ్




ఇదే కథతో హిందీలో రణ్‌దీప్ హుడా సినిమా

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నిర్మాతగా టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ ప్రధాన పాత్రలో వస్తున్న పాన్ ఇండియా మూవీ 'ది ఇండియా హౌస్'. 2023 మే 28న అఫీషియల్ గా స్టార్ట్ అయిన ఈ సినిమాను రామ్ చరణ్?తో పాటు.. విక్రమ్ రెడ్డి, అభిషేక్ అగర్వాల్ కలిసి నిర్మిస్తున్నారు. స్వాతంత్ర సమరయోధుడు 'వీర్ సావర్కర్' కథకు లింక్ ఉన్న కథతో 'ది ఇండియా హౌజ్' సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో నిఖిల్ 'శివ' అనే పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ వీడియోకి ఆడియన్స్ నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అయితే, ది ఇండియా హౌజ్ చిత్ర యూనిట్ కి షాక్ ఇస్తూ మరో సినిమా కూడా 'వీర్ సావర్కర్' కథతో తెరకెక్కుతోంది. బాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ రణదీప్ హుడా కూడా వీర్ సావర్కర్ కథతో ఓ సినిమా చేస్తున్నాడు. ఆయనే స్వయంగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న మూవీ 'సావర్కర్'. ఈ ఏడాదిలోనే ఆడియన్స్ ముందుకి రానున్న ఈ మూవీ నుండి టీజర్ రిలీజ్ చేసారు మేకర్స్. వీర్ సావర్కర్ 140వ జయంతి సందర్భంగా ఈ టీజర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, కుదిరామ్ బోస్ లాంటి ఫ్రీడ్ ÷టైర్స్?ను ప్రేరేపించిన గొప్ప నాయకుడు సావర్కర్. అలాంటి నాయకుడి కథని ఎవరు, ఎందుకు చంపేసారు? అంటూ 'సావర్కర్' టీజర్ ని సూపర్బ్ గా ప్రెజెంట్ చేసాడు రణదీప్ హుడా. ఈ టీజర్ కు కూడా ప్రేక్షకుల నుండి భారీ స్పందన వస్తోంది. మరి ఒకే పాయింట్ తో రానున్న ఈ రెండు సినిమాల మధ్య పోలికలు ఉంటాయా లేక పాయింట్ ఒకటైనా ప్రెజెంటేషన్ వేరేగా ఉండనుందా? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఆదిపురుష్ నుంచి.. రామ్ సియా రామ్ పాట విడుదల

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ రాముడిగా, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ సీతగా రానున్న వస్తున్న చిత్రం ఆదిపురుష్. రామాయణం గాధ ఆధారంగా వస్తున్న ఈ మైథిలాజికల్ మూవీని బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్‌లో వేగం పెంచేసింది చిత్ర యూనిట్. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన పోస్టర్స్,టీజర్, ట్రైలర్ కు ఆడియన్స్ నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై అంచనాలు కూడా భారీగా పెరిగి పోయాయి. ఇక ఇటీవల జై శ్రీరామ్ అనే సాంగ్ ని రిలీజ్ చేయగా అది కూడా సూపర్ హిట్ అయ్యింది. ఇక తాజాగా ఈ మూవీలోని రామ్ సియా రామ్ అనే పాటని రిలీజ్ చేసారు మేకర్స్. ఈ పాట కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ పాటలో నా రాఘవుడు ఎక్కడ ఉంటే అదే ణా ప్రపంచం, మీ నీడైన మిమ్మల్ని వదిలేయొచేమో కానీ ఈ జానకి మాత్రం మిమ్మల్ని వదిలి ఉండలేదు అని జానకి పాత్రలో కృతి చెప్పిన డైలాగ్స్ అద్భుతంగా ఉన్నాయి. జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ని జూన్ 6న నిర్వహించబోతున్నారు మేకర్స్. టి సిరీస్, ట్రోల్స్ సంయుక్తంగా ఈ సినిమాని 600 కోట్ల బ్జడెట్ తో నిర్మించారు.



# అందాలతో హుషారెక్కిస్తున్న శ్రద్దాదాస్

అందాలతో కుర్రకారుకు ఊపిరాడ నివ్వకుండా చేయడంలో శ్రద్దా దాస్‌ది అందవేసిన చెయ్యి. ఎప్పుడు ఎలాంటి ఫోజులు సోషల్ మీడియాలో షేర్ చేసి ఆకట్టుకోవాలో ఈమెకు తెలిసినంతగా మరొకరికి తెలియకపోవచ్చు. ఎప్పటికప్పుడు తన అందచందాలతో మాయ చేసేస్తూ ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ బికినీలో దర్శనమిచ్చింది. అర్ధరాత్రి వేళ బికినీ వేసుకొని తాను స్విమ్మింగ్ పూల్ లో జలకాలాడుతున్న ఫోటోలను షేర్ చేసింది. నలుపు రంగు బికినీ చుట్టూ చీకటిలో ఆమె మాత్రం చందమామలా కనిపిస్తోంది. ఒక ఫోటోలో అయితే.. స్విమ్మింగ్ పూల్ ఒడ్డుపై నడుస్తూ కనిపించింది. ఆ ఫోటో చూస్తుంటే సాగరసంగమంలో కమల్ హాసన్ తకిటతదిమి పాట గుర్తుకు వస్తోంది.ఆ పాట సంగతి పక్కన పెడితే చీకటిలోనూ శ్రద్దా అందాలను శ్రద్ధగా చూడాలనిపించేలా ఉన్నాయి. తన థైస్ తో సహా సోకులన్నీ కనిపించేలా ఆమె విందు చేస్తుండేలా ఈ ఫోటోలు ఉండటం విశేషం.ఇప్పుడు ఈ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.



హీరోయిన్ అవ్వాలనే ఆశతో ఆమె ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కానీ ఆ ఆశలు నెరవేరలేదు. చెప్పుకోవడానికి చాలా సినిమాలే చేసినా ఏదీ పెద్దగా ప్రాధాన్యత ఉన్న పాత్ర కాదు. ముఖ్యంగా సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలు చేసింది. 'సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం' సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆ సినిమాలో ఆమె అందానికి అందరూ ఆకర్షితులయ్యారు.కానీ హీరోయిన్ ఛాన్స్ లు మాత్రం రాలేదు. ఆ సినిమా నుంచి ఆమెకు అన్నీ బోల్డు పాత్రలే దక్కాయి. ప్రభాస్ డార్లింగ్ అల్లు అర్జున్ ఆర్య2 వంటి చిత్రాల్లో మంచి పాత్రలే దక్కాయి. ఇటీవల రీసెంట్ ఏక్ మినీ కథ సినిమాలో ఓ ముఖ్యమైన పాత్రలో కనిపించారు. ఆ తర్వాత ఎలాంటి సినిమాల్లో కనిపించకపోవడం గమనార్హం.

# బ్రో నుంచి అదిరిపోయే లుక్స్



మెగా హీరోలు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ మొదటిసారి కలిసి నటిస్తున్న సినిమా 'బ్రో'. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ దేవుడిగా నటిస్తుండగా, సాయి ధరమ్ తేజ్ మార్కండేయులు (మార్క్)గా కనిపించనున్నాడు. తమిళ నటుడు, దర్శకుడు సముద్రఖని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా నుంచి ఇప్పటికే రీలీజైనా పవన్, సాయి తేజ్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ కు ఆడియన్స్ నుండి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా పవన్-సాయి తేజ్ కలిసున్న కొత్త పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ మెగా అభిమానులకి ఫుల్ కిక్ ఇస్తోంది. పవన్ ఒక స్టైలిష్ బైక్ పైన ఒక కాలు పెట్టి నిలబడగా, వెనుక చేతులు కట్టుకోని సాయి ధరమ్ తేజ్ నిలబడి ఉన్నారు. ఈ కొత్త పోస్టర్ చాలా ఇంప్రెసీవ్‌గా ఉంది. అంతేకాదు ఈ పోస్టర్ లో పవన్ వేసుకున్న షూస్ గురించి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ఆ షూస్ ఏంటన్నా అలా ఉన్నాయి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక బ్రో సినిమా జులై 28న థియేటర్స్ లోకి రానుంది. మరి మెగా మామ అల్లుళ్ళ కాంబో వర్కౌట్ అయితే.. థియేటర్స్‌లో మెగా ఫాన్స్ రచ్చ మాములుగా ఉండదు అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కుటుంబంతో వెకేషన్‌కు వెళ్లిన ఎన్టీఆర్

వేసవి సెలవలు వస్తున్నాయి అంటే స్కూల్, కాలేజీ పిల్లలకు సెలవలు ఇచ్చేస్తారు కదా. మరీ అందరితో పాటు తెలుగు సినిమా నటులు కూడా వేసవి సెలవుల్లో చాలామంది తమ పిల్లలని విహారా యాత్రలకు తీసుకు వెళుతూ వుంటారు. మహేష్ బాబు, అల్లు అర్జున్ , ఎన్టీఆర్ లాంటి నటులు తమ పిల్లలకి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వాళ్ళని వెకేషన్స్ కి తీసుకు వెళుతూ వుంటారు. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ కుటుంబంతో విహార యాత్రకి వెళ్ళాడు. అతను వెళుతున్నప్పుడు ఎయిర్ పోర్ట్ లో అతనివి, కుటుంబ ఫోటోస్ చాలా వైరల్ అవుతున్నాయి. ఎన్టీఆర్, భార్య ప్రణతి, ఇద్దరు కుమారులతో విహార యాత్రకి ఆదివారం వెళ్లినట్టుగా ఈ ఫోటోలను బట్టి తెలుస్తోంది. ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న 'దేవర' సినిమా షూటింగ్ లో బిజీగా వున్నాడు. మధ్యలో ఇలా కొన్ని రోజులు బ్రేక్ తీసుకొని, కుటుంబంతో ఆలా వెకేషన్ కి వెళుతున్నారు. ఇది చాలా చిన్న ట్రిప్ అని, మళ్ళీ వచ్చి 'దేవర' ఆ।లజీసజీ సినిమా షూటింగ్ లో పాల్గొంటాడు అని చెప్తున్నారు. ఇందులో బాలీవుడ్ కి చెందిన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, సైఫ్ ఆలీ ఖాన్ విలన్ గా చేస్తున్నాడు.



# ఆనాడు విరాళం ఇచ్చా...

'2018లో కేరళను వరదలు ముంచెత్తిన సమయంలో అక్కడ గీత గోవిందం సినిమాను రిలీజ్ చేసాం. ఈ సినిమాకు వచ్చిన వసూళ్లను.. అక్కడి వరద బాధితుల కోసం విరాళంగా ఇచ్చాం. అందుకేనేమో మలయాళ ఇండస్ట్రీ హిట్ మూవీ '2018' ని తెలుగులో రిలీజ్ చేసే అవకాశం నాకు వచ్చింది. ఇంతమంచి అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్ వేణు, ఆంథోనీ, పద్మ కుమార్‌గార్లకు థ్యాంక్స్' అని టాలీవుడ్ నిర్మాత 'బన్నీ' వాసు చెప్పుకొచ్చారు. టోవినో థామస్, అపర్ణ బాలమురళి ప్రధాన పాత్రల్లో వచ్చిన మలయాళ చిత్రం '2018'. జూడ్ ఆంథోనీ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మలయాళంలో ఈ నెల 3న రిలీజై అక్కడ ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ సినిమా వచ్చిన రెస్పాన్స్ చూసి నిర్మాత బన్నీ వాసు 2018 మూవీని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాడు. ఈ సినిమా మే 26న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగులో కూడా ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో.. హైదరాబాద్‌లో '2018' సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ ఈవెంట్?కు 2018 హీరో టోవినో థామస్ తో పాటు చిత్ర యూనిట్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో వినో థామస్ మాట్లాడుతూ?'ఇకపై నేను నటించే సినిమాలను తెలుగులో కూడా విడుదల చేస్తాను, ఈ సినిమాకి ఇంత ప్రేమను అందించిన తెలుగు ప్రేక్షకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని చెప్పుకొచ్చాడు.



# అద్భుత నటి సాయిపల్లవి

## నటిగా 8 ఏళ్లు పూర్తిచేసుకున్న నటి

ఆమె నటించిన ప్రతి పాత్రకు ది బెస్ట్ అనిపించుకుంది. తన యాక్టింగ్ వెర్సటాలిటీతో నిజంగానే హైబ్రీడ్ పిల్ల అనిపించుకుంది నటి సాయిపల్లవి. వినోదం అయినా, భావోద్వేగం అయినా హావభావాల్లో క్వీన్‌గా గుర్తింపు పొందింది. ప్రేమమ్‌లో'మలర్'గా ఆమెకు వెండితెరకు పరిచయమై ఎనిమిదేళ్లు పూర్తయింది. ఆ పాత్రకు సాయి పల్లవి తెచ్చిన వన్నెతో ఇప్పటికీ మలర్ పాత్ర ప్రేక్షకుల మదిలో గుర్తుండి పోయింది. ఈ సినిమా విడుదలై నేటికి 8 వసంతాలు పూర్తయింది. ఈ సందర్భంగా సాయి పల్లవి అభిమానులు ఆమెను నెట్టింట ట్రెండ్ చేస్తున్నారు. లేడీ పవర్‌స్టార్‌కు సినీ రంగంలో ఎనిమిదేళ్లు అంటూ ఆమె సాధించిన ఘనతను, నటిగా ప్రాణం పోసిన పాత్రలను అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు. డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యారు సాయి పల్లవి. మొదట్లో ఆమెకు నటన ఒక హాబీ మాత్రమే. తర్వాత నటననే కెరీర్‌గా ఎంచుకున్నారు. ఓ పక్క డాక్టర్ చదువు, మరో పక్క యాక్టింగ్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తున్నారు. మామూలుగా ఇంటి గెలిచి.. రచ్చ గెలవాలి అంటారు. అయితే సాయి పల్లవి రచ్చ గెలిచి ఆ తరువాతే ఇంట గెలిచింది. తమిళనాడులో జన్మించిన సాయి పల్లవి నటిగా మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో గుర్తింపు పొందింది. అంతకుముందు 'కస్తూరి మాన్', 'ధామ్ ధూమ్' చిత్రాల్లో నటించిన అవి చిన్న పాత్రలు మాత్రమే. హీరోయిన్‌గా తెరకు పరిచయం అయింది మాత్రం 'ప్రేమమ్'తోనే. మొదట హీరోయిన్ కావాలనే ఆలోచన ఆమెకు లేదట. మలయాళ దర్శకుడు అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన 'ప్రేమమ్' చిత్రంలో ముగ్గురు హీరోయిన్లలో ఒకరిగా మలర్ అనే టీచర్ పాత్రలో నటించింది. 2015లో ఆ చిత్రం విడుదలైంది. అందులో మలర్ పాత్రతో సాయి పల్లవి ఎంతగా ఆకట్టుకుందో తెలిసిందే! తదుపరి ఆ చిత్రంతో నటనకు ఫుల్‌స్టాప్ పెట్టి వైద్య వృత్తిలో స్థిరపడాలని భావించింది. జార్జియాలో వైద్య విద్యను అభ్యసించారు. డాన్స్ అంటే ఆసక్తి ఉండడంతో తల్లి దగ్గరే సాంప్రదాయ నృత్యం నేర్చుకుంది. 'ఢీ' తెలుగు వేదికపై తన నాట్య ప్రతిభను చూపడం తన లైఫ్ మారిపోయింది. ప్రేమమ్' సాధించిన విజయం, డాన్స్ టాలెంట్ ఆమెకు తమిళం, తెలుగు భాషల్లో నటిగా అవకాశాలు వచ్చేలా చేశాయి. అలా నటనలో కొనసాగింది. అలాగని వైద్యవృత్తిని పక్కనపెట్టలేదు. ఎగ్జామ్స్ రాస్తూ దానిని కొనసాగిస్తున్నారు. నటన పరంగా వచ్చిన ప్రతి అవకాశాన్ని ఆమె అంగీకరించలేదు. తనకు నచ్చిన, తను ఏ పాత్రకు నప్పుతుందో ఆ పాత్రలనే ఎంపిక చేసుకుంటూ ముందుకెళ్లింది. తెలుగులో శేఖర్ కమ్ముల దరకత్వం వహించిన 'ఫిదా' చిత్రంతో తెలుగులో మోస్ట్ వాంటెట్ యాకె?ట్రస్‌గా నిలిచింది. అందులో భానుమతిగా నేచురల్ యాక్టింగ్‌గా చెరగని ముద్ర వేసింది. నటనలో నిజంగానే హైబ్రీడ్ పిల్ల అనిపించుకుంది. ఇలా తెలుగులో 'మిడిల్ క్లాస్ అబ్బాయి', 'లవ్‌స్టోరీ', 'పడిపడి లేచే మనసు', 'శ్యామ్‌సింగరాయ్', 'విరాట పర్వం' చిత్రాల్లో తన నటన అద్భుతం. తెలుగు, తమిళ భాషల్లో ఆమె నటించిన చిత్రాలు కమర్షియల్‌గా వర్కవుట్ కాలేదేమో కానీ నటిగా ఆమె యాక్టింగ్ ఎక్కడా ఫెయిల్ కాలేదు. సాయి పల్లవి సినిమాలో ఉందీ అంటే సినిమా చూడొచ్చు అనేంతగా గుర్తింపు పొందింది. 2022లో ఆమె నటించగా విడుదలై గార్గి కూడా చక్కని గుర్తింపు తీసుకొచ్చింది. అయితే ఏడాదిగా ఆమె నుంచి ఒక చిత్రం కూడా రాలేదు. ఎందుకు సినిమాలకు వచ్చింది.. అని ప్రశ్నిస్తే 'సినిమాల్లో గ్యాప్ రాలేదని.. నేను గ్యాప్ తీసుకున్నా' అని సాయిపల్లవి సమాధానమిచ్చింది. ప్రస్తుతం తమిళంలో కమల్ హాసన్ నిర్మిస్తున్న ఓ చిత్రంలో శివకార్తికేయన్ సరసన నటిస్తున్నారు సాయి పల్లవి.



PRINTED AND PUBLISHED BY V NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com